జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 25, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## అతనొక్కడే!

1977లో దారుణంగా ఓడిపోయి 78 లో పార్టీ పోయి..! గుర్తు పోయిన అత్యంత కష్టమైన టైంలో ఈయన ఇందిరా కాంగ్రెస్‌లో ఉంటే, అనూహ్యంగా ఆమె మళ్ళీ ప్రధాని అయ్యారు..! అప్పుడే ఆంధ్రాలో రెడ్డి సిండికేట్ పెద్ద నాయకులందరినీ తీసుకుపోతే డిపాజిట్స్ కూడా రావనుకున్న ఇందిరా మిగతా.. 2లో

# టీడీపీ పగ్గాలు లోకేష్‌కు?

- పార్టీలో పెరుగుతున్న వాదనలు
- మంత్రి పదవి వద్దని సీనియర్ల సూచనలు
- బాబులా పార్టీపై పట్టు పెంచుకోవాలని సలహాలు
- బాబు సీఎం-లోకేష్ పార్టీ అధ్యక్షుడైతేనే మంచిదంటున్న సూచనలు
- కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో రాణించడం లేదా?
- బాబు అరెస్టు ఎపిసోడ్‌లో అంతా తానై నడిపిన లోకేష్
- ఆ సమయంలో జాతీయ నేతలతో చర్చలు
- హిందీ, ఇంగ్లీషు భాషలపై పట్టు అదనపు అర్హతలు
- పాదయాత్రతో యువనేతగా ముద్ర
- ప్రజానేతగా తీర్చిదిద్దిన యువగళం
- ప్రసంగాలతో రాణిస్తున్న వైనం
- సీనియర్లు-జూనియర్ల సమన్వయంలో పాస్
- బుద్దా వెంకన్న వాదనతో ఏకీభవిస్తున్న సీనియర్లు





### కామెంట్

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమయిందన్న సంకేతాలు వినిపిస్తున్న సమయంలో.. ఆ పార్టీలో కొత్త వాదనకు తెరలేచింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలన్న వాదనకు ప్రాణం పోసింది. మాజీ ఎమ్మెల్సీ, బాబు కుటుంబానికి వీర విధేయుడు-విశ్వసనీయుడైన బుద్దా వెంకన్న ప్రాణం పోసిన ఈ చర్చకు, సీనియర్లు సైతం మద్దతునిస్తున్నారు. ఎన్నికల ముందు తన రక్తంతో జై చంద్రబాబు అని రాసిన బుద్దా వెంకన్న తెరలేపిన ఈ చర్చ ఆసక్తికరంగా మారింది.

నిజానికి దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీల అధినేతలయినా, వారి వారసులకే పార్టీ పగ్గాలందిస్తుంటారు. ఇందులో కొత్తదనమేదీ లేదు. బీఆర్ఎస్, డిఎంకె, బిజూజనతాదళ్, జనతాదళ్ సెక్యులర్, సమాజ్‌వాదీపార్టీ, రాష్ట్రీయ లోక్‌దళ్, ఆర్జేడీ, నేషనలిస్టు కాంగ్రెస్, మజ్లిస్ వంటి ప్రాంతీయ పార్టీలన్నీ.. తమ వారసులను ఉత్తరాధికారులుగా ప్రకటించినవే. వీటిలో బీఆర్ఎస్, నేషనలిస్టు కాంగ్రెస్, మజ్లిస్, జనతాదళ్, సమాజ్‌వాదీపార్టీ, డీఎంకె పార్టీ అధినేతల వారసులు,కుటుంబసభ్యులంతా క్రియాశీల రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న వారే.

తెలంగాణలో బీఆర్ఎస్ అధ్యక్షుడైన కేసీఆర్ కుమారుడు కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. బిడ్డ కవిత, మేనల్లుడు హరీష్‌రావు, షడ్డకుడి కొడుకు సంతోష్‌రావుతో పాటు.. మహారాష్ట్ర ఇన్చార్జిగా మరో బంధువు కీలకపాత్ర పోషిస్తున్నారు. కేటీఆర్-కవిత తొలుత కేటీఆర్ బిడ్డలుగానే తెరపైకి వచ్చినప్పటికీ, తర్వాతి కాలంలో వారి సొంత ప్రతిభతో ఈ స్థాయికి చేరుకున్నారన్నది నిర్వివాదాంశం. ఇప్పుడు తెలంగాణలో అద్భుతంగా మట్లాడే అతి కొద్దిమందిలో కేటీఆర్-కవిత ఒకరన్నది కాదనలేని నిజం. అలాగే వైఎస్ బిడ్డ షర్మిల కూడా తన ప్రసంగాలతో అందరినీ ఆకర్షిస్తున్నారు.

తాజాగా ఏపీలో కూడా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్‌ను పార్టీ ఉత్తరాధికారిని చేయాలన్న వాదనకు తెరలేచింది. ఇది ఆలస్యమేమీ కాకపోయినా, సరైన సమయమనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బాబు కుటుంబం, రాష్ట్రం నలుమూలలా విడిపోయి పార్టీ కోసం పనిచేసింది. ఎప్పుడూ బయటకు రాని బాబు భార్య భువనేశ్వరి, ఈసారి నిజం గెలవాలి పేరుతో రాష్ట్రం చుట్టివచ్చారు. చంద్రబాబు జైల్లో ఉండగా, రాజమండ్రికి తరలివచ్చిన అభిమానులను ఆమె స్వయంగా ఓదార్చారు. బాబు అరెస్టు వార్తతో మృతి చెందిన వారి కుటుంబాల వద్దకు వెళ్లి స్వయంగా పరామర్శించారు. ఇక మొండిఘటమైన చంద్రబాబు.. మండుటెండలను కూడా లెక్కచేయకుండా 45 సెగల సెల్సియస్‌లో చొక్కాలు కూడా చెమటతో తడిసపోయి, చెమట చుక్కలు కళ్లలో పడుతున్నా ఖాతరు చేయకుండా ప్రచారం చేశారు.

రేపటి ఫలితాలు టీడీపీకే అనుకూలంగా ఉన్నాయన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ మేరకు జాతీయ, స్థానిక సర్వే సంస్థల వేళ్లు కూడా కూటమి వైపే చూపిస్తున్నాయి. ప్రధాని మోదీ-కేంద్రహోంమంత్రి అమిత్‌షా కూడా స్వయంగా జగన్ ఓడిపోతున్నాడని, బాబు సీఎం అవుతున్నారని జోస్యం చెప్పారు. ఇవన్నీ కూటమి ముందస్తు విజయదరహాసాలే. అయితే మిగతా.. 2లో



7 లో

మోడీది నియంతృత్వ పోకడ



### హైదరాబాద్ టు ఇరాన్..వయా..

## కేరళ- బెంగళూరు కిడ్నీరాకెట్

- కేరళలో బయటపడ్డ అంతర్జాతీయ కిడ్నీ రాకెట్
- హైదరాబాద్ వైద్యుడి హస్తం
- కారుచౌకగా కిడ్నీలుకొట్టేస్తున్న ముఠా
- ఇరాన్‌లోనే కిడ్నీ మార్పిడి
- ఇప్పటిదాకా 20 మందిని ఇరాన్ తీసుకువెళ్లినట్లు నిందితుడి ఒప్పుకోలు

హైదరాబాద్:
ఇది ఒళ్లుజలదరించే వార్త. అవసరంలో ఉన్న పేదవారే లక్ష్యంగా కొన్నేళ్లుగా సాగుతున్న కిడ్నీ రాకెట్ అనే అమానవీయ వికృత వ్యాపారం. మన దేశంలో కిడ్నీలను ఇడ్లీలంత కారుచౌకగా కొనుగోలు చేసి, ఇరాన్‌లోకి కిడ్నీ రోగులకు అందిస్తున్న వైనం బట్టబయలయింది. ఈ రాకెట్ హైదరాబాద్ నుంచి ఇరాన్.. మిగతా.. 2లో

# ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్



- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

హైదరాబాద్:
ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గంలో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్ధిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రైవేట్ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేదని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సీఈవో సూచించారు. ప్రైవేట్ కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ సిబ్బంది ఓటు వేసేందుకు వీలుగా షిఫ్టుల సర్దుబాటు లేదా ఆలస్యంగా వచ్చేందుకు లేదా మధ్యలో వెళ్లి ఓటు వేసి వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కోరారు.


కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 6 లో



రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవంతో వైసీపీ భూస్థాపితం 5 లో



వెధవల్లారా... ఖాకీ డ్రస్ వేసుకోవడానికి సిగ్గు లేదా? 2 లో





### తెలంగాణ అవతరణ వేడుకల

## నిర్వహణకు ఈసీ అనుమతి

హైదరాబాద్,మహానాడు:
తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించనున్నారు. ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధశాఖల అధికారులను ఆదేశించారు.

# రెడ్డమ్మ..శ్రీరెడ్డి పీఠం పెడుతోందా?

- సన్యాసినిగా మారిన శ్రీరెడ్డి?
- సోషల్‌మీడియాలో ఫొటోలు వైరల్

(మార్తి సుబ్రహ్మణ్యం)

హలో.. ఈ ఫొటో ఎవరిదో చూశారా? కనిపెట్టడం కొంచెం కష్టంగా ఉందా? ఇంకొంచెం కళ్లు పెద్దవిచేసి చూడండి. ఈ స్వామి ఎవరో తెలుస్తుంది. ఏంటీ ఇంకా అర్థం కాలేదా? ఆయన స్వామి కాదు. సన్నాసామె! సారీ.. సన్యాసామె!! ఇంకా మీకు వెలగలేదా? అయ్యో.. అయ్యో.. అయ్యయ్యో! జీకెలో అంత పూరయితే కష్టం కదండీ. సినిమాలే కాదు. అప్పుడప్పుడు యూట్యూబులూ చూస్తుండాలండి. సరే మీకు ఇంకో చాన్సు. అప్పుడోసారి హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ చాంబరు ఆఫీసులో, బట్టలిప్పి నగ్నప్రదర్శన చేసింది కదా? ఇంకా గుర్తురాలేదా? ప్చ్!

పోనీ.. మొన్నామధ్య జగనన్న చెల్లెలు షర్మిలను, బండబూతులు తిట్టిన జగనన్న వీరాభిమాని ఎవరో గుర్తొచ్చిందా? అంతకుముందు మంత్రి రజనీనుద్దేశించి.. 'ఏంటీ అంత తిప్పుకుంటున్నావ్. నీకంతలేదు. కాస్త తగ్గించుకో'మని అసూయతో వార్నింగు ఇచ్చిన యూట్యూబర్ ఆమె. ఇప్పుడు గుర్తొచ్చిందా? హమ్మయ్య. ఆమెనే ఆలిండియా జగన్మోహన్‌రెడ్డి అభిమాన మహిళా సంఘానికి తమిళనాడు అధ్యక్షురాలు శ్రీరెడ్డి మేడమ్ అన్నమాట!

ఇప్పుడామె టాపిక్కు మనకెందుకంటారా? మామూలుగా అయిదే అది కరెస్టే. కానీ ఇప్పుడు శ్రీరెడ్డి సన్యాసం పుచ్చుకుని, సన్నాసిని.. సారీ సన్యాసిని అయినట్లు.. త్వరలో రెడ్డమ్మ శ్రీరెడ్డిపీఠం



కూడా పెట్టబోతున్నట్లు సోషల్‌మీడియా కోడై కూస్తోంది. ఎప్పుడూ నిండుగా కొంగుకప్పుకుని, పట్టుచీరతో భారతీయ స్త్రీలా కనిపించే శ్రీరెడ్డి.. ఒక్కసారి సన్యాసిని ఎందుకయింది? ఎప్పుడయిందని నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. దానికి సంబంధించిన ఒక ఫొటో తెగ చక్కెర్లు కొడుతోంది.

ఇందులో పెద్ద ఆశ్చర్యమేమీలేదు. ఇప్పుడు చాలామంది సినిమావాళ్లు.. పాపప్రక్షాళన కోసం గుళ్లూ-గోపురాలు తిరిగి, ఆశ్రమాల చుట్టూ తిరుగుతున్నారు. అంతకుముందు ప్రముఖ నటుడు ధూళిపాళ్ల కూడా కాషాయం కట్టేశారు. లేటెస్టుగా కడప జిల్లాలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ కూడా రాజకీయాలు చాలించి, సన్యాసి అవతారమెత్తారు. అలా.. మన యంగ్ లేడీ శ్రీరెడ్డి కూడా మిగతా.. 2లో

2

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 25, మే 2024

# టీడీపీ పగ్గాలు లోకేష్‌కు?

(మొదటిపేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో చంద్రబాబు సీఎంగా ఉండి, లోకేష్‌ను పార్టీ అధ్యక్షుడిగా చేయాలన్న వాదన బుద్దా వెంకన్న రూపంలో తెరపైకి వచ్చింది.

నిజానికి ఈ భావన చాలాకాలం నుంచి పార్టీ శ్రేణుల్లో ఉన్నదే. కాకపోతే దానికి ఇదే తగిన సమయమన్నది వారి వాదన. ఎందుకంటే పార్టీ అధినేత చంద్రబాబు వయసు ఏడుపదులు దాటింది. యోగా-మితాహారం-కఠినమైన ఆరోగ్యనిబంధనలు పాటిస్తున్నందుకే బాబు ఇంత ఫిట్‌గా ఉండగలుగుతున్నారు. ఆయన వయసున్న జాతీయ నాయకులలో 80 శాతం కొడుకులకు పగ్గాలందించి, ఇంటిపట్టునే ఉంటున్నారు. ఇప్పుడు పార్టీలో చాలామంది బాబు సహచరుల్లో సీనియర్లు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, రిటైరయ్యే దశకు చేరారు. కానీ చంద్రబాబు 45 డిగ్రీల సెగల సెల్సియస్‌లో కూడా ప్రచారం చేశారంటే, దానికి కారణం ఆయనలో సడలని మనోస్థైర్యమే.

ఎంత ఆత్మస్థైర్యం లేకపోతే.. ఆ వయసులో 65 రోజులు జైల్లో ఉన్నప్పటికీ, మళ్లీ నవయువకుడిలా కార్యక్రమాల్లో ఎంతమంది పాల్గొనగలరు? ఒక్క చంద్రబాబు తప్ప! తిరుమల మెట్లు అలుపెరగకుండా కుర్రాడిలా చకచకా ఎక్కడం. బస్సు నిచ్చెనలుపట్టుకుని పైకి వెళ్లడం, పొలం గట్లను యువకుడి మాదిరిగా జంప్ చేయడం.. ఇవన్నీ ఈ వయసులో బాబుకు మాత్రమే సాధ్యం! అదే యువకుడైన జగన్ కిందకు వంగి కొబ్బరికాయ కూడా కొట్టలేకపోయిన వీడియాలను తెలుగు ప్రజలు తిలకించారు. ఎన్నికల్లో బాబు మండుటెండల్లో చెమటోడుస్తూ ప్రచారం చేస్తే, జగన్ ఏసీ బస్సు నుంచి ప్రచారం చేయడాన్ని విస్మరించకూడదు.

అయితే ఆహార నియమాలు ఎంత కఠినంగా పాటించినప్పటికీ, ప్రకృతి ధర్మం అనేది ఒకటుంటుంది. దానికి ఎవరూ మినహాయింపు కాదు. పైగా రేపు బాబు సీఎం అయితే ఆయనపై తలకుమించిన పనిభారం-బాధ్యత ఉంటుంది. అన్ని రంగాల్లో భ్రష్టుపట్టిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, ఇచ్చిన హామీలు నెరవేర్చి, మళ్లీ ఆంధ్రాను అగ్రస్థానంలో నిలబెట్టడం తలకు మించిన భారమే. అదే సమయంలో పార్టీని కూడా నిర్వహించాలంటే అది పెనుభారమే అవుతుంది. ఇప్పటివరకూ సీఎం-పార్టీ అధినేత బాధ్యతలు నిర్వహించడం ఒక ఎత్తు. రేపు రెండూ నిర్వహించడం మరో ఎత్తు. ఆ ఒత్తిళ్లు తట్టుకోవాలంటే, చంద్రబాబు వయసు సహకరించదన్నది నిష్ఠుర నిజం.

పైగా చంద్రబాబు సీఎం-పార్టీ అధ్యక్షుడైతే ఈ సమయంలో, దేనికీ న్యాయం చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. బాబు సీఎంగా ఉండగా, అధికారులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. పార్టీ నేతలకు ఆ స్థాయిలో సమయం కేటాయించలేదు. సూటు-బూటు వేసుకున్న వారికే ఎక్కువ సమయం కేటాయించేవారన్న విమర్శలుండేవి. ఇప్పుడు ఐదేళ్లపాటు వైసీపీని ఎదిరించి, పార్టీని బతికించిన వారికి న్యాయం చేయడం ఒక బాధ్యత. గతంలో మాదిరిగా దానిని విస్మరిస్తే, అది ప్రత్యర్థి పార్టీకి అవకాశంగా మారడం ఖాయం.

పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరు దన్నుగా నిలిచారన్న అంశానికి ప్రాధాన్యం ఇవ్వకుండా, మళ్లీ పాతవైఖరి ప్రదర్శిస్తే అది పార్టీకే నష్టం. నిజానికి పార్టీ అధికారం కోల్పోయి, పార్టీ ఆఫీసుపై దాడి చేసే వరకూ.. పదవులు అనుభవించిన చాలా మంది నేతలు అడ్రసు లేరు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నైలో వ్యాపారాలకు పరిమితమయ్యారు. ఆ సమయంలో నియోజకవర్గ ఇన్చార్జిలు ఇస్తామన్నా మాకొద్దని తప్పించకున్నారు. ఇప్పుడు అలాంటి వారితోపాటు, ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారు బాబు వద్దకు బొకేలు పట్టుకురావడం.. పార్టీ జెండాను పుండ్లు పడేలా మోసిన వారి మనోభావాలు దెబ్బతినేందుకు కారణమవుతున్నాయి. పార్టీ సోషల్‌మీడియా గ్రూపుల్లో అప్పుడే తరహా వ్యాఖ్యలు మొదలయ్యాయి.

అందుకే లోకేష్‌కు పార్టీ పట్టాభిషేకం చేయాలన్నది పార్టీ శ్రేణుల వాదన. ఇందులో నిజం లేకపోలేదు. అయితే లోకేష్ మంత్రివర్గంలో ఉండకుండా, పార్టీ అధ్యక్షుడికే పరిమితమైతేనే అద్భుత ఫలితాలు వస్తాయి. అది పార్టీకి కూడా శ్రేయస్కరమన్నది సీనియర్ల మనోగతం. నిజానికి గత ఎన్నికల్లో లోకేష్ పోటీ చేసి తప్పుచేశారని, అదే ఆయన పోటీ చేయకుండా ఎన్నికల సమన్వయం చేసి ఉంటే, ఫలితాలు మరోలా ఉండేవన్నది ఇప్పటికీ కొందరు సీనియర్ల వాదన. బాబు ఎన్నికల ప్రచారంలో ఉంటే, లోకేష్ సమన్వయం చేసి ఉండేవారని, అప్పుడు ఫలితాలు మరోలా ఉండేవన్నది వారి మనోగతం. ఇద్దరూ పోటీ చేయడం వల్ల సమన్వయం దెబ్బతిందన్నది సీనియర్ల విశ్లేషణ.

నిజానికి చంద్రబాబు కూడా తొలుత పార్టీ ప్రధాన కార్యదర్శిగానే తన ప్రతిభ కనబరిచారు. ఆగస్టు సంక్షోభంలో బీజేపీతోపాటు, అన్ని పార్టీలనూ ఏకం చేసి ఎన్టీఆర్‌ను తిరిగి గద్దెనెక్కించడంలో కీలక పాత్ర ఆయనదే. తొలుత కేవలం ఎన్టీఆర్ ఆకర్షణపై అధికారంలోకి వచ్చిన టీడీపీని, శిక్షణా తరగతులు-సభ్యత్వాలు-కంప్యూటరీకరణతో, కార్యకర్తల పార్టీగా తీర్చిదిద్దిన ఘనత బాబుదే. ఎన్టీఆర్ పార్టీకి జీవం పోస్తే,చంద్రబాబు దానిని కార్యకర్తల పార్టీగా మలిచారు. ఆగస్టు సంక్షోభంలో బాబు ప్రతిభ బయట ప్రపంచానికి తెలిస్తే.. ఆయన అరెస్టు సమయంలో లోకేష్ పాత్ర కార్యకర్తలకు తెలిసింది. అమిత్‌షా నుంచి జాతీయ నేతలతో సమన్వయం-న్యాయవాదులతో చర్చలు-పార్టీ క్యాడర్‌తో భేటీలన్నీ లోకేష్ ఏకకాలంలో చేసినవే.

సూటిగా చెప్పాలంటే.. బాబుకు భిన్నమైన వైఖరి లోకేష్‌ది. ఆయన గంటలపాటు మాట్లాడరు. వచ్చిన వారిని ఎక్కువ సేపు వెయిట్ చేయించరు. చేయగలిగింది మాత్రమే చెప్పే ఖచ్చితత్వం. ఈ తరం రాజకీయాలకు అదే సరైనది. ట్రెండ్‌ను ఫాలో అవుతుంటారు. నిజానికి రెండేళ్ల క్రితం వరకూ లోకేష్ నాయకత్వాన్ని, చాలామంది సీనియర్లు ఇష్టపడలేదు. కానీ మారిన ఆయన తీరు చూసి.. ఈ పార్టీకి లోకేష్ కరెక్టన్న అభిప్రాయానికి వచ్చారు. అంటే లోకేష్ తనను తాను మలచుకున్నట్లే లెక్క.

కాకపోతే లోకేష్ మంత్రివర్గంలో చేరకుండా, పార్టీ అధ్యక్షుడి వరకూ పరిమితమైతే బాగుంటుందన్నది సీనియర్ల సలహా. ఎందుకంటే ఈ ఐదేళ్లలో క్షేత్రస్థాయిలో వైసీపీతో పోరాటాలు చేసిన కార్యకర్తలు అన్ని విధాలా నష్టపోయారు. నియోజకవర్గ స్థాయి నేతలదీ అదే పరిస్థితి. పైగా వైసీపీకి 60-65 స్థానాలు వస్తాయన్న ప్రచారం జరుగుతోంది. అంటే ఆ పార్టీకి 40 శాతం ఓట్లు సాధిస్తే, మళ్లీ యుద్ధవాతావరణమే ఉంటుంది. ఈ ఐదేళ్లలో వైసీపీ ఆర్థికంగా బాగా స్థిరపడినందున, వచ్చే ఐదేళ్లూ ఆర్థిక వనరులు వెచ్చించేందుకు వెనుకాడదు. కాబట్టి ఎక్కువకాలం పార్టీపైనే దృష్టి సారించవలసి ఉంటుంది.

ముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో లోకేష్ చెప్పిన రెడ్‌బుక్ అమలుపై శ్రేణులు ఎదురుచూస్తున్నారు. వీటికి మించి.. బాబు చేతికి పార్టీ పగ్గాలు వచ్చిన తర్వాత, వరసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవు. మళ్లీ ఐదు-పదేళ్లు ఎదురుచూడాల్సిన పరిస్థితి. భవిష్యత్తులో ఈ పరిస్థితి రాకుండా, బెంగాల్‌లో జ్యోతిబసులా వరసగా అధికారంలో ఉండాలంటే పార్టీని తీర్చిదిద్దాలి.

అందుకు మంత్రి పదవి అడ్డంకే అవుతుందన్నది సీనియర్ల విశ్లేషణ.

# వెధవల్లారా...ఖాకీ డ్రస్ వేసుకోవడానికి సిగ్గు లేదా?

- వైసీపీకి అమ్ముడుబోయిన కాపలా కుక్కలు
- పోలీసులపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యలు



**అమరావతి, మహానాడు:** పోలీసులపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు వైసీపీకి కాపలా కుక్కల్లాగా వ్యవహరిస్తున్నారని, ఏపీలో పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని ధ్వజమెత్తారు. బదిలీ, సస్పెన్షన్ అయిన వెధవ లు ఖాకీ డ్రస్ వేసుకోవడానికి సిగ్గు లేదా అంటూ ప్రశ్నించారు. పోలీసులు అమ్ముడుపోయిన కుక్కలు అంటూ మండిపడ్డారు. ఈవీఎంలను పగులగొట్టిన పిన్నెల్లిని పట్టుకోలేని అసమర్థులు పోలీసులని, పోలీసు వ్యవస్థను తప్పుదారి పట్టించిన అపఖ్యాతి జగన్‌కే దక్కుతుందని విమర్శించారు. ఏపీ హోంమంత్రి ఎవరో కూడా తెలియని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. రూ.10 వేల కోట్లు ప్రధా న పార్టీలు ఎన్నికల్లో ఖర్చు పెట్టాయని, ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైం దన్నారు. ఓటు వేయడానికి డబ్బులు ఇవ్వా లంటూ ధర్నాలు చేయడం హాస్యాస్పదమని, 2029 ఎన్నికలకు ఓటు వేయాలం టే అభ్యర్థి ఇంటికి వెళ్లి కొట్టే పరిస్థితికి రాబోతుందన్నారు. దేశం ప్రమాదంలో ఉందని, ఓట్ల కోసం మోదీ మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యానించారు. 200 లక్షల కోట్ల అప్పుల్లోకి దేశం వెళ్లిపోయిందని, 42 శాతం పట్టభద్రు లు దేశంలో నిరుద్యోగులుగా ఉన్నారని, 2047 వరకు మోదీ ప్రధానిగా ఉంటే దేశం సర్వనాశన మవ్వక తప్పదన్నారు. లౌకిక వాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాం గాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# రెడ్డమ్మ..శ్రీరెడ్డి పీఠం పెడుతోందా?

(మొదటిపేజీ తరువాయి..)

యూట్యూబర్ జీవితంపై విరక్తి వచ్చి, ఏ హిమాల యాలకో, ఏ రిషికేష్‌కో వెళ్లి శేషజీవితాన్ని అక్కడే గడిపేస్తూ ఆవిధంగా ముందుకువెళుతున్నారేమో అన్నది సోషల్‌మీడియా వనంలో వినిపిస్తున్న టాక్.(అన్నట్లు అక్కడ రిషికేష్‌లో మన జగన్గురువు-జగద్గురువు- ఆదిశంకరాచార్య అంశతో చినముషిడివాడలో అవతరించిన శ్రీమాన్ విశాఖ స్వరూపానంద భగవత్పాదుల వారి ఆశ్రమం కూడా ఉంది కాబట్టి, ఇక ల్యాంగేజీప్రాబ్లెమ్ లేనట్లే. వీలుంటే అక్కడి సర్కారుతో మాట్లాడుకుని, ఒక ఎకరం భూమిలీజుకు తీసుకుని శ్రీరెడ్డి పీఠం పెట్టుకోవచ్చు.

ఆ మేరకు సన్యాసినిగా మారిన శ్రీరెడ్డి ఫొటో ఇప్పుడు సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవటం వరకూ బాగానే ఉంది. అసలు నిజమా? అబద్ధమా? నిర్ధారించేవారెవరూ లేరు. అయితే ఒకటి మాత్రం నిజం. ఒకవేళ రెడ్డమ్మ సన్యాసినిగా మారితే.. జగనన్న అభిమానులను ఇకపై యూట్యూబ్‌లో అలరించే వారెవరన్నది ఒక్కటే బాధ.

# హైదరాబాద్ టు ఇరాన్..వయా.. కేరళ- బెంగళూరు కిడ్నీరాకెట్

(మొదటిపేజీ తరువాయి..)

మధ్యలో కేరళ-బెంగుళూరు మీదుగా సాగుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడి హస్తం ఉన్నట్లు తేలడం మరో షాకింగ్ న్యూస్.

హైదరాబాద్ కేంద్రంగా ఇరాన్.. వయా కేరళ ఈ వికృత వ్యాపారం నడుస్తోంది. పేద యువకులకు డబ్బు ఆశ చూపి 40 మంది కిడ్నీలను ఇడ్లీల్లా అమ్మేశారు. అయితే కిడ్నీ ఇచ్చిన ఓ యువకుడు మృతి చెందడంతో విషయం బయట పడింది. కేరళలో వెలుగు చూసిన ఈ భాగోతానికి ముఠా మాస్టర్ హైదరాబాద్‌కు చెందిన వైద్యుడుగా గుర్తించారు పోలీసులు. కేరళతో ముడిపడి ఉన్న అంతర్జాతీయ అవయవ రవాణా రాకెట్‌ను పోలీసులు ఛేదించారు.

త్రిస్సూర్‌కు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేసి కొచ్చిలో మరొకరిని అదుపులోకి తీసుకున్న తర్వాత, గత రెండు రోజుల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం వేట మొదలు పెట్టారు పోలీసులు.

హైదరాబాద్‌లో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ వెలుగు చూసింది. డబ్బు అవసరం ఉన్న యువతను గుర్తించి.. వారికి డబ్బు ఆశ చూపి, కిడ్నీలు విక్రయించేలా దళారులు ఒప్పిస్తున్నారు.

ఒక్కో కిడ్నీ దానం చేసినందుకు రూ.20 లక్షల వరకూ ఇస్తామని ఆశపెడుతున్నప్పటికీ ఖర్చులన్నీ చూపించి, రూ.6 లక్షలు ముట్ట చెబుతున్నారు. డోనర్లు ఇరాన్ వెళ్లేందుకు కావాల్సిన పాస్‌పోర్టు, వీసాల వంటివి మరికొందరు దళారులు సమకూరుస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు నుంచి డోనర్లు ఇరాన్‌కు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

అవయవ సేకరణ కోసం భారతదేశం నుండి 20 మందిని ఇరాన్‌కు తీసుకెళ్లినట్లు సబిత్ పోలీసుల ముందు అంగీకరించినట్లు సమాచారం. కిడ్నీ మార్పిడి కోసం భారతదేశం నుండి అక్రమంగా ప్రజలను రిక్రూట్ చేసే రాకెట్‌లో తాను భాగమని సబిత్ పోలీసులకు చెప్పాడు.

హైదరాబాద్, బెంగళూరుకు చెందిన యువకులను ఇరాన్‌లో కిడ్నీ దాతలుగా నియమించుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ రాకెట్‌లో హైదరాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు కూడా ఉన్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఢిల్లీకి చెందిన వ్యక్తికి కిడ్నీ దానానికి సంబంధించి మొదట హైదరాబాద్‌కు చెందిన వ్యక్తితో తనకు పరిచయం ఏర్పడిందని, ఆ తర్వాత తనను అవయవ వ్యాపారంలోకి తీసుకున్న ఇతరులను కలిశానని సబిత్ పోలీసులకు చెప్పాడు.

ఈ అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులు విచారణ ప్రారంభించారు. నకిలీ ఆధార్ మరియు ఇతర గుర్తింపు కార్డులతో కేరళకు చేరుకున్న కొంతమంది వలస కార్మికులను అవయవ లావాదేవీల కోసం సబిత్ ఇరాన్‌కు రిక్రూట్ చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు NIA రంగంలోకి దిగింది. కేరళలో నమోదైన FIR ఆధారంగా ముఠాపై కేసు నమోదు చేసి కీలక సూత్రధారి మరో ఇద్దరి కోసం గాలిస్తుంది.

హైదరాబాద్‌లో ఇంకా ఈ రాకెట్‌కు ఎన్ని లింకులు న్నాయన్న దానిపై విచారణ ప్రారంభమయింది.

# అతనొక్కడే!

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ అధికారం చేపట్టింది..ఈయన పోటీ చేసింది ఇందిరా కాంగ్రెస్ లో..! 81 లో ఈయన్ని అల్లుడు చేసుకుంటే, 83 లో అన్నగారు సీఎం అయ్యారు.

84లో అన్నగారిని బలవంతంగా కుర్చీ దించాక ఈయన వచ్చి వెనక నిలబడితే మళ్ళీ కుర్చీ నడుచుకుంటూ వచ్చింది. 85 లో అర్థాంతరంగా సభ రద్దు చేస్తే ఈయన పోటీ చెయ్యక పోయినా ఇటు పక్కే ఉన్నారు ఆయన మళ్ళీ సీఎం అయ్యారు. 94లో ఈయన ముందుండి నడిపిస్తే, బొటాబోటిగా గెలిస్తుంది అనుకున్న టీడీపీ, చరిత్ర చూడని సునామీ సృష్టించింది. ఇక దేవేగౌడ..గుజ్రాల్ లాంటి నాయకుల సుడి అయితే చెప్పే పని లేదు.

ఇంకా 13 రోజులకే ప్రభుత్వం కూలిపోయిన వాజపాయి గారి పక్కకు వెళితే వరుసగా రెండు సార్లు పీఎం అయ్యారు. రక్త పిపాసి అని పేరు తెచ్చుకున్న మోడీ పక్కకు వెళితే పూర్తి మెజారిటీ తెచ్చుకున్న మొదటి నాన్ కాంగ్రెస్ ప్రధాని అయ్యారు. ఇప్పుడు మళ్ళీ మోడీ పక్కన ఉన్నారు.

ఫన్ ఏమిటంటే ఇదే టైం లైన్ లో మహామేత పక్కన ఉన్నోళ్ల పరిస్థితి ఏమైందో కాస్త గుర్తు తెచ్చుకోండి. మా గొప్పోళ్ళు అనుకున్న నీలం..కాసు రెడ్ల దగ్గరనుండి..కాళిక అనుకున్న ఇందిర నుండి.. వావ్ అన్న రాజీవ్ గాంధీ గారి నుండి అబ్బో అనుకున్న ఉమ్మడి ఆంధ్రా వరకు అతని కాలు యాడ బెడితే ఆడ..! అప్పం బప్పం!

- శ్రీనివాసబాబు


## కౌంటింగ్ కేంద్రాల వద్ద
# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాలు సర్వం సిద్ధం**

**కౌంటింగ్ విధుల్లో వెయ్యి మందికి పైగా అధికారులు, సిబ్బంది**

**సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా నడుమ ఓట్ల లెక్కింపు**

**జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, సీపీ పీహెచ్‌డీ రామకృష్ణ**



**విజయవాడ,మహానాడు:** జిల్లాలో ఈ నెల 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జూన్ 4న ఓట్ల లెక్కింపు జరపాల్సి ఉన్నందున ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలను అనుసరించి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాలను ఈ నెల 31వ తేదీ నాటికి సర్వం సిద్ధం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు.. పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ, జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్వో పి.సంపత్ కుమార్‌బీ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని.. ఈ ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. పనులను మరింత వేగవంతం చేసి ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాల్లో 100 శాతం పనులు పూర్తిచేయనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని వసతులతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వెయ్యి మందికి పైగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర సిబ్బంది కౌంటింగ్ విధుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని.. సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా నడుమ ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఫలితాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా ద్వారా అందించేందుకు వీలుగా హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం, ఎల్ఈడీ టీవీలతో మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రౌండ్ల వారీగా ఫలితాలను మీడియాకు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి నిబంధనల మేరకు మొబైల్ ఫోన్లకు అనుమతి లేనందున నియోజకవర్గాల వారీగా మొబైల్ ఫోన్లను భద్రపరిచేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఈవీఎంలను తీసుకెళ్లేందుకు, సిబ్బంది, అధికారులకు ఒకవైపు, అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మరో వైపు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించేం దుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.

### పటిష్ట భద్రత మధ్య లెక్కింపు: పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ

కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా విధానాన్ని అమలుచేస్తున్నామని.. పాస్‌లు, గుర్తింపు కార్డులు కలిగిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల ఆవరణలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్లను అనుమతించబోమన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ నడుమ పకడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పార్కింగ్‌కు కూడా సరైన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో డీసీపీలు టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్వో కె.మాధవి, నందిగామ ఆర్వో ఎ.రవీంద్రరావు, విజయవాడ పశ్చిమ ఆర్వో ఇ.కిరణ్మయి, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ట్రాన్స్‌కో, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 25, మే 2024

# తెలంగాణ దశాబ్ది

**- కేసీఆర్ పాలనలో వైద్య ఆరోగ్య విప్లవం**


**- ట్విట్టర్(ఎక్స్)లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో వైద్యఆరోగ్యరంగం చైతన్యంతో వర్ధిల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. ఆ మేరకు తమ హయాం నాటి ఆసుపత్రుల కళకు సంబంధించిన ఫొటోలు పెట్టారు.

నేను రాను బిడ్డో
సర్కారు దవాఖానకు
అనే దుస్థితి నుండి
పోదాం పద
సర్కారు దవాఖానకే
అనే ధీమాను ఇచ్చినం!

జననం నుండి మరణం దాకా,
ప్రతి దశలో మన సర్కారున్నది అనే
గొప్ప భరోసా తెచ్చినం.

కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు
డయాలసిస్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ కేంద్రాలు
బస్తీ దవాఖానలు, మాతాశిశు ఆసుపత్రులు
నగరం నలుమూలలా
నిర్మాణంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు
వరంగల్ నడిబొడ్డున




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ దవాఖానా
జనాభా దామాషాలో
మరే రాష్ట్రంలో లేనన్ని మెడికల్ సీట్లు!

ఒకటా? రెండా?
కేసీఆర్ పాలనలో వైద్య ఆరోగ్య రంగం
దేశ చరిత్రలోనే ఒక అరుదైన విప్లవం.

# అనిల్ అంబానీకి నోటీసులు

- **రూ.2,599 కోట్లు చెల్లించాలంటూ ఆదేశం**

**ఢిల్లీ,మహానాడు:** భారతదేశపు ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ అన్న అనిల్ అంబానీ కష్టాలు తీరే సూచనలు కనిపించడం లేదు. కోట్ల రూపాయల నోటీసుపై అనిల్ అంబానీ మరోసారి టెన్షన్ పడాల్సిన పరిస్థితి నెలకొంది.

రూ. 2,599 కోట్ల భారీ మొత్తాన్ని చెల్లించాలంటూ అనిల్ అంబానీకి చెందిన ఓ కంపెనీకి తుది నోటీసు అందిందని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఇంత భారీ మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి వారికి 15 రోజుల సమయం మాత్రమే ఉంది.

మీడియా నివేదికల ప్రకారం, DMRC రిలయన్స్ ఇన్‌ఫ్రా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ (DAME-PL)కి నోటీసు పంపింది. ఇందులో ఎస్‌బీఐ ప్రైమ్ లెండింగ్ రేటు +2 చొప్పున వడ్డీతో సహా రూ. 2,599 కోట్ల వాపసు అడిగారు. దీని చెల్లింపు 15 రోజుల్లోగా జరగాలి. చెల్లించకపోతే, DMRC కోర్టు ధిక్కారానికి అనిల్ అంబానీ DAMEPLపై చట్టపరమైన చర్య తీసుకుంటుంది.



నోటీసు ప్రకారం, DMRC యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కి వ్యతిరేకంగా ప్రాథమిక తీర్పు వెలువడినప్పుడు దాని ఎస్క్రో ఖాతాలో రూ. 2,599 కోట్లు జమ చేసింది. ఇప్పుడు DMRC ఈ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని అనిల్ అంబానీ కంపెనీకి 15 రోజుల గడువు ఇవ్వడంకి పెద్ద టెన్షన్‌గా మారింది.

## మమ్మల్ని నమ్మండి.. మేం మారిపోయాం!

# పశువుల డాక్టర్లు ఒకటయ్యారు!

(అన్వేష్)

ఈ చిత్రంలో కనిపిస్తున్నవారంతా పశువుల డాక్టర్లు కావడం విశేషం. వీరంతా అమెరికాలో ఒకటయ్యారు. ఎన్నికలు ముగియడంతో ఒకప్పటి పశువుల డాక్టర్ అయిన గన్నవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ, కరుడుగట్టిన జగనాభిమాని.. అమెరికాలో పశువుల డాక్టర్‌గా పనిచేస్తున్న పంచ్ ప్రభాకర్ అండ్ అదర్స్, ఇటీవల అమెరికాలో ఒకచోట కలిశారు. ఆ సందర్భంగా సోషల్‌మీడియాలో బయటకొచ్చిన ఫొటో ఇది.

ఆసందర్భంగా వంశీ అక్కడి టీడీపీకి సానుకూలంగా ఉంటూ, చంద్రబాబు–లోకేష్‌తో సన్నిహితంగా ఉండే వారిని కలిశారన్నది సోషల్‌మీడియా వార్తల భోగట్టా. ఆ ప్రకారంగా తాను జగన్ ఒత్తిడి మేరకే చంద్రబాబు–భువనేశ్వరిని దూషించానని, తనకు బాబు అంటే చాలా అభిమానమని చెప్పారట. లోకేష్‌తో గతంలో ఉన్న మనస్పర్థల వల్లే తాను దూరమయ్యాను తప్ప, టీడీపీ రక్తం తనలో ఉందని వివరించారట. అయితే ఈ పరిస్థితిలో మీ గురించి చెబితే, తమనే దూరం పెడతారని సదరు తమ్ముళ్లు 'సారీ డాక్టర్' అంటూ జారుకున్నారట.

ఇక టీడీపీలో వర్కవుట్ కాదని తెలిసి బీజేపీలో అగ్రనేతలతో సన్నిహితంగా ఉండేవారిని కలసి, తాను బీజేపీలో చేరతానని చెప్పారట. అయితే అక్కడ కూడా దాదాపు అలాంటి సమాధానమే వచ్చిందట. ఇవన్నీ సోషల్‌మీడియాలో వచ్చే.. ట అనే కథనాలే . నిజం వల్లభుడికెరుక?

ఇక వంశీ పక్కనే నిలబడ్డ వీర జగనాభిమాని పంచ్ ప్రభాకర్ అయితే.. ఎన్నికలు ముగిసిన తర్వాత విడుదల చేసిన ఒక వీడియో, జగనన్న కార్యకర్తలను నోరెళ్లబెట్టింది. ఇప్పటివరకూ తాను ఆవేశంలో తెలిసో, తెలియకో తప్పులు చేసి ఉంటే మన్నించాలని ఆ వీడియోలో మనసారా ప్రార్థించారు. ఎవరైనా తన వ్యాఖ్యల వల్ల గాయపడిఉంటే క్షమించాలని కోరారు. దానితో "ఇందేదబ్బా.. పంచన్నలో ఇంతలో ఇంత మార్పు? కొంపదీసి జగనన్న పార్టీ ఓడిపోతుందని అమెరికాలో ఉన్నవాళ్లకూ తెలిసిందా ఏమప్పా" అని సోషల్‌మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.

అంతేనా? జగనన్నను ఐదేళ్లపాటు మోసి, చంద్రబాబు–లోకేష్–టీడీపీని మూకుమ్మడిగా తిట్టిపోసిన ప్రముఖ జర్నలిస్టులు కమ్ యూట్యూబర్స్ గొంతులుకూడా ఎన్నికలకు కొంచెం ముందు.. ఎన్నికల తర్వాత పూర్తిగా మారిపోవడమే వింత.



అప్పటిదాకా హైదరాబాద్ కేంద్రంగా, టీ డీపీపై ఒంటికాలితో లేచిన ఈ జర్నలిస్టు ప్రముఖులు.. కొద్దికాలం నుంచి టీడీపీ అనుకూలస్వరం వినిపిస్తుండంతో, సోషల్‌మీడియా ఆశ్చర్యంగా నోరెళ్లబెడుతోంది. అయితే మిగిలిన నెటిజన్లు మాత్రం.. 'అన్నయ్యకు ఈనెల వైసీపీ పేమెంట్ ఇచ్చినట్లు లేదు' అని కొందరు... 'కొత్త పేమెంట్ పార్టీ కోసం అడ్వాన్సుబుకి ఒగులేమో గురూ' అంటూ పోస్టులు పెడుతున్నారు. సోషల్‌మీడియా కదా.. సోషలిజం మరి! ఎవరినేమంటాం చెప్పండి?!

# ఇదెక్కడి న్యాయం?



(మార్తి సుబ్రహ్మణ్యం)

ప్రపంచం మొతాన్ని నిశ్చేష్టులను చేసిన ఒక దౌర్జన్యం.. ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన ఒక దారుణ దృశ్యం చూసి యావత్ దేశమే ఖంగుతింది. పరాయి రాష్ట్రాల పత్రికలు– మీడియా ఆ అరాచకంపై పుంఖానుపుంఖాలుగా ఏకిపారేశాయి. అసలు ప్రజాస్వామ్యవాదుల నోట మాట లేదు. ఒక ఎమ్మెల్యే పోలింగ్ బూత్‌లోకి అనుచరులతో దౌర్జన్యంగా దూసుకువెళ్లి, ఈవీఎంను నేలకేసికొట్టిన దౌర్జన్యాన్ని దర్శించి, యావత్ ప్రపంచమే విస్తుపోయింది.

అంత గూండాయిజానికి తెగబడ్డ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, పోలీసులు గృహనిర్బంధంలో ఉంచిన తర్వాత కూడా పరారవడం, పోలీసు వ్యవస్థను– అసమర్థతను –నిజాయితీని వెక్కిరించడమే. 'ఇది సిగ్గుమాలిన తనమ'ని స్వయంగా సీఈసీనే వ్యాఖ్యానించిందంటే, నేర తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఊహించవచ్చు.

ఈవీఎం పగులకొట్టి, రాష్ట్రం దాటి పరారైన పిన్నెల్లి, ఆయన సోదరులు.. ఇప్పటికీ ముసుగులు వేసుకుని దర్జాగా తిరుగుతున్నారు.

కానీ అటు పల్నాడులో వైసీపీ శ్రేణులు, ఆయనను విచిత్రంగా ఇప్పటికీ పులిగా పొగుడుతుంటారు. అరెస్టుకు భయపడి పరాయి రాష్ట్రానికి పరారయిన వ్యక్తి, పులి ఎలా అవుతాడు స్వామీ? పిల్లి కదా? సరే.. పిన్నెల్లి పులా? పిల్లినా అన్నది కాదు చర్చ! అంత ఘనకార్యం చేసిన వ్యక్తికి, హైకోర్టు బెయిల్ ఇవ్వడంపైనే ఇప్పుడు సామాజికమాథ్యమాల్లో జరుగుతున్న 'న్యాయ'మైనచర్చ.

అసలు ఈ దేశంలో న్యాయం ఉందా?.. ఇదెక్కడి న్యాయం?.. అంటే ఈవీఎం పగుల కొట్టిన వారిని వెంటనే అరెస్టు చేయకూడదా? మరి పోలింగ్ సమీపంలో గుమిగూడిన వారిపై పోలీసులు ఉత్తిపుణ్యానికి లాఠీ చార్జీ ఎందుకు చేస్తున్నట్లు? ఎన్నికల్లో రెండు వర్గాల ఘర్షణ సందర్భంలో, ఇరు పార్టీ కార్యకర్తలను ఎందుకు అరెస్టు చేస్తున్నట్లు?

ఇదే తీర్పును పక్క రాష్ట్రంలోని ఏ అభ్యర్థి అయినా స్ఫూర్తిగా తీసుకుని.. ఫలానా ఏపీలో ఇలా చేస్తే అక్కడ హైకోర్టు బెయిల్ ఇచ్చి కౌంటింగ్ ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకూ వెసులుబాటు ఇచ్చింది కదా? అని ఆయన క్రిమినల్ లాయర్ ఉదహరించరని గ్యారంటీ






ఏమిటి? ఒక హత్య చేసిన వాడి ఇంట్లో పెళ్లి ఉంటే, ఆ పెళ్లి అయ్యేంత వరకూ అతగాడిని అరెస్టు చేయవద్దని చెప్పడం న్యాయమేనా? ఇదీ ఇప్పుడు బుద్ధిజీవుల మధ్య 'న్యాయం'గా జరుగుతున్న చర్చ!

"సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌ను ప్రత్యేకంగా చూసింది. ఇది సాధారణ తీర్పులా లేదు. అసాధారణ తీర్పు అన్నది కేవలం నా ఉద్దేశం మాత్రమే కాదు. అందరూ ఇలాగే భావిస్తున్నారు"

**- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా**





"మా తీర్పుపై వ్యాఖ్యానించే స్వేచ్ఛ వారికి ఉంది. వాటిని స్వాగతిస్తున్నాం"

**- సుప్రీంకోర్టు**

కొద్దిరోజుల క్రితం ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టయిన, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. దానిపై స్వయంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కొన్ని వ్యాఖ్యలు చేశారు. "సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌ను ప్రత్యేకంగా చూసింది. ఇది సాధారణ తీర్పులా లేదు. అసాధారణ తీర్పు అన్నది కేవలం నా ఉద్దేశం మాత్రమే కాదు. అందరూ ఇలాగే భావిస్తున్నారని" వ్యాఖ్యానించారు.

అయితే అమిత్‌షా వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఏమీ ఆగ్రహించలేదు. వచ్చి బోనెక్కమని ఆదేశించలేదు. మా తీర్పుపై వ్యాఖ్యానించే స్వేచ్ఛ వారికి ఉంది. వాటిని స్వాగతిస్తున్నాం" అని స్పష్టం చేసింది. ఇప్పుడు ఈవీఎంను పగుల కొట్టిన ఎమ్మెల్యేకి బెయిల్ ఇచ్చిన వైనంపైనా.. సరిగ్గా తెలుగునాట బుద్ధిజీవుల్లో అలాంటి చర్చ–విశ్లేషణలే జరుగుతుండటం విశేషం.

ఈవిఎంను ధ్వంసం చేసిన పారిపోయిన ఎమ్మెల్యేపై, రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసింది సీఈసీనే. దాని ఆదేశాల మేరకే డీజీపీ ప్రత్యేక బృందాలను హైదరాబాద్‌కు పంపించారు. ఎమ్మెల్యేను పట్టుకునే పనిలో ఉండగనే, పిన్నెల్లి హైకోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకోవడం సాధారణ ప్రజలను విస్మయపరిచింది. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌పై అమిత్‌షా అన్నట్లుగానే.. పిన్నెల్లికి బెయిల్ ఇవ్వడం అసాధారణమని, ఒక్కరే కాదు. అందరూ అభిప్రాయపడుతున్నారు!

అసలు హైకోర్టు.. ముందు ఎమ్మెల్యేను పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆదేశిస్తుందని, న్యాయవ్యవస్థను నమ్మే విశ్వాసులంతా ఆశించారు. కానీ అందుకు భిన్నంగా జూన్ 6 వరకూ అరెస్టు చేయవద్దని, ఆదేశించడం విస్మయపరిచింది. నిజానికి పిన్నెల్లిని అరెస్టు చేయాలని సీఈసీ, ఏపీ సీఈఓను ఆదేశించారు. ఆమేరకు ఆయన డీజీపీని పురమాయించారు.

ఇటీవల ఒక కేసు సందర్భంలో.. సీఈసీ వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోలేమని, ఇదే హైకోర్టు జడ్జిగారు స్పష్టం చేసిన వైనాన్ని విస్మరించలేం. మరిప్పుడు సీఈసీ ఆదేశాలకు విలువ లేదా? రేపు ఇలాగే రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ.. డీజీపీని ఏదైనా ఆదేశిస్తే, ఆయన ఎన్నికల సంఘాన్ని గౌరవిస్తారా? ఎలాగూ హైకోర్టు బెయిల్ ఇస్తుంది కాబట్టి, మనకెందుకులేనని నిమ్మకునీరెత్తినట్లు ఉంటారా? అన్నది.. ఇప్పుడు న్యాయవ్యవస్థను గౌరవించే జీవుల మధ్య జరుగుతున్న ఆసక్తికరమైన చర్చ.

అదొక్కటే కాదు. పిన్నెల్లికి బెయిల్ నేపథ్యంలో ఇంకా అనేక చిత్రవిచిత్రమై సందేహాలు తెరపైకొస్తున్నాయి. రేపు కౌంటింగ్‌రోజు అధికార పార్టీ ఎమ్మెల్యే లోపలికి వచ్చి, తనకు అనుకూలంగా లేని గ్రామాల ఈవీఎంలను నేలకేసి కొట్టి తగులబెట్టారనుకుందాం. అప్పుడు గౌరవనీయ ఎమ్మెల్యేను పోలీసు అక్కడికక్కడే అరెస్టు చేయాలా? లేక 6 వతేదీ వరకూ వేచిచూడాలా? అన్నది తీర్పు వచ్చిన తర్వాత ఎవరికైనా వచ్చే సందేహం! నిజమే కదా? ఎలాగూ ఒక ఎమ్మెల్యేకు అలాంటికేసులోనే, 6వ తేదీ వరకూ అరెస్టు చేయకుండా వెసులుబాటు ఇచ్చింది కాబట్టి.. మిగిలిన వారు ఎవరైనా ఆయనను అనుసరించినా, వారికి సైతం 6వ తేదీ వరకూ వెసులుబాటు ఉన్నట్లే లెక్క కదా? ప్రజాస్వామ్యవిలువలపై ఏమాత్రం విలువలేని అదే పిన్నెల్లి మళ్లీ కౌంటింగ్ సెంటర్‌లోకి వచ్చి విధ్వంసం సృష్టించరని ఏ వ్యవస్థ గ్యారంటీ ఇస్తుంది? అన్నది 'దర్మరాజు'ల మధ్య 'న్యాయై'మెనచర్చ.

అసలు అధికారులు–పోలీసుల సమక్షంలోనే ఈవీఎంను పగలకొట్టిన పిన్నెల్లి.. సాక్షులను ప్రభావితం చేయవదన్న తీర్పుపైనా చర్చ జరుగుతోంది. అంతమంది ఉన్నా ఎవరినీ లెక్కచేయని పిన్నెల్లి, బెయిల్‌పై బయట ఉంటే ఇక పరిస్థితి ఏమిటో గ్రహించడానికి మేధావి కానవసరం లేదు. ఢిల్లీ మంత్రి సిసోడియా బయటకు వస్తే, సాక్షులను ప్రభావితం చేస్తారన్న ముందుచూపుతోనే సుప్రీంకోర్టు ఇప్పటిదాకా ఆయనకు బెయిల్ ఇవ్వలేదు.

సిసోడియా–పిన్నెల్లి కేసులు వేరేయినప్పటికీ... సాక్షులను ప్రభావితం చేసే స్థాయిలోనే ఉండటాన్ని విస్మరించకూడదు. అసలు పిన్నెల్లి బయట ఉండగనే, జనాలను బెదిరించిన వీడియోలు కనిపిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు బెయిల్‌పై వస్తే ఎవరినీ ప్రభావితం చేయవద్దంటే, వినటానికి పిన్నెల్లి ఎల్‌కేజీ విద్యార్థి కాదు. ఈవీఎంను బండకేసికొట్టి, అడ్డొచ్చిన మహిళను బండబూతులు తిట్టిన అధికార పార్టీ ఎమ్మెల్యే! అన్నది న్యాయవ్యవస్థను నమ్మే, పెద్దమనుషుల మధ్య జరుగుతున్న చర్చ!

ఎలాగూ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ కేసుకు సంబంధించి.. మా తీర్పులపై వ్యాఖ్యలను స్వాగతిస్తాం అని అంతపెద్ద సుప్రీంకోర్టు జడ్జీలే చెప్పారు. కాబట్టి అమిత్‌షా లెవల్లో అందరూ, పిన్నెల్లి బెయిల్ కేసును సోషల్ మీడియాలో చర్చిస్తున్నారన్నమాట. మంచిదే..

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024

## మేడిగడ్డ ప్రాజెక్టు దగ్గర
# మళ్లీ భారీ శబ్దాలు



**భూపాలపల్లి:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర మళ్లీ భారీ శబ్దాలు, ప్రకంపనలు వచ్చాయి. శుక్రవారం ఏడో బ్లాకులోని 16వ గేటును పైకి ఎత్తేందుకు ప్రయత్నించగా భూగర్భంలో శబ్దాలు వినిపించాయి. దీంతో బ్యారేజ్ పెను ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందన్న అనుమానంతో పనులు నిలిపివేశారు. గతంలో వరదల సమయంలో పునాదుల కింద ఇసుక కొట్టుకు పోవడంతో భారీ గొయ్యి ఏర్పడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దానిని పూడ్చివేశాకే గేట్లు తెరిచే అవకాశం ఉంది.

# 16 ఏళ్లకే ఎవరెస్ట్‌ను ఎక్కేసింది!

- తొలి భారత పిన్న వయస్కురాలిగా రికార్డ్
- ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో కామ్యా



**ముంబయి:** ప్రపంచంలోకెల్లా అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి ముంబైకి చెందిన 16 ఏళ్ల కామ్యా కార్తికేయన్ అసాధారణ రికార్డు నెలకొల్పింది. మౌంట్ ఎవరెస్ట్‌ను నేపాల్ వైపు నుంచి అధిరోహించి న తొలి భారత పిన్నవయస్కురాలిగా నిలిచింది. అలాగే ప్రపంచం మొత్తం మీద ఈ ఘనత సాధించిన రెండో అతిపిన్న వయస్కురాలిగా ఖ్యాతిగాంచింది. భారత నౌకాదళంలో పనిచేసే తన తండ్రి ఎస్.కార్తికేయన్‌తో కలసి కామ్యా ఈ నెల 20న 8849 మీటర్ల ఎత్తయిన ఎవరెస్ట్‌ను అధిరోహించింది. ఈ విషయాన్ని భారత నౌకాదళానికి చెందిన వెస్ట ర్న్ నేవల్ కమాండ్ 'ఎక్స్' వేదికగా తెలియజేసింది.

# రాష్ట్రంలో కూటమి గెలుపునకు అవకాశం

- కౌంటింగ్ ఏర్పాట్లకు సిద్ధం కండి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



**విజయవాడ:** రాష్ట్రంలో కూటమికి అవకాశం ఉందని పలు విశ్లేషణలు తేటతెల్లం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.

వెబెక్స్ వీడియో మాధ్యమం ద్వారా శుక్రవారం ఆమె రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, కౌంటింగ్ ఏజెంట్లు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు 500 ఓట్లకు ఒక్కో టేబుల్ ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో అధికారులతో మాట్లాడి స్పష్టత ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో కష్టించి పనిచేసిన కార్య కర్తలు ఇళ్లకు వెళ్లి కృతజ్ఞతలు తెలపాలని నిర్దేశించారు. ఎన్నికల సమయంలో కూటమిలో ఉన్న పార్టీలు ఎంత సమన్వయంతో పనిచేశామో...కౌంటింగ్ ప్రక్రి యలో కూడా అంతే సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు ఎన్నికలలో కష్టించి పనిచేశారని వారంద రికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో విస్తారక్‌లు చేసిన కృషిని కూడా ప్రస్తావించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సర్కారు అక్రమ కేసులకు భయపడేది లేదు

- కేసీఆర్ తయారుచేసిన సైనికులం
- గద్దెనెక్కిన నాటి నుంచే బెదిరింపులు ప్రారంభం
- వైఫల్యాలను ఎత్తిచూపితే, హామీలపై ప్రశ్నిస్తే కేసులు
- ప్రభుత్వ తప్పులకు బీఆర్ఎస్ నేతలపై ప్రతీకార చర్యలు
- న్యాయస్థానాల్లో తేల్చుకుంటాం..దోషులుగా నిలబెడతాం
- బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడమే అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని, మాట్లాడే వారిని లక్ష్యంగా చేసుకుని అణచివేత ధోరణితోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చీ రాగానే డిసెంబర్ 4నే హుజురాబాద్ లో రావుల భరత్‌రెడ్డి అనే బీఆర్ఎస్ కార్యకర్తపై కేసు పెట్టారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై లాఠీచార్జికి నిరసనగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు అతనిపై ఓ పోలీసు ఫిర్యాదు చేస్తే కేసు పెట్టారు. పంటలు ఎండిపోతున్నా యి. కాలువల్లో నీళ్లు రావడం లేదని ప్రశ్నించినందుకు తుంగతుర్తికి చెందిన సురేష్ యాదవ్‌పై డిసెంబర్ 20న దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి అట్రాసి టీ కేసు పెట్టారు. ప్రభుత్వాన్ని విమర్శించాడని కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్‌కు చెందిన పిట్టల శ్రవణ్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు మార్చి 5న కేసు పెట్టారు. క్రిమినల్‌ను తీసుకొచ్చినట్టు లొకేషన్ ట్రేస్ చేసి అతని స్వగ్రామం నుంచి హైదరాబాద్‌కు కిడ్నాప్ చేసి తీసుకొచ్చారు. మార్చి 15న పంటలు ఎండుతున్నాయని ఎండిన పంటల వీడియో తీసి రైతులతో మాట్లాడించి సోషల్ మీడియాలో పెట్టిన ధర్మపురికి చెందిన సల్వాజీ మాధవరావుపై దాడి చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి జైలుకు పంపించారు.

### బీఆర్ఎస్ ఆనవాళ్లు లేకుండా చేయాలని ప్రయత్నాలు

ఓయూలో నీరు, కరెంటు కొరత ఉందంటూ సెలవులు ప్రకటిస్తూ హాస్టల్ వార్డెన్ ఇచ్చిన సర్క్యులర్‌ను సోషల్ మీడియాలో పెట్టినందుకు మే 1న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాగేందర్‌పై కేసు పెట్టి జైలుకు పంపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్‌ను పోస్ట్ చేశారు. అయినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఆర్టీసీ లోగో విషయంలో కొణతం దిలీప్, హరీష్ రెడ్డిపై కేసు పెట్టారు. అప్పటికే కాంగ్రెస్ వ్యక్తులు, పలు మీడియా సంస్థలు టీజీఎస్ఆర్టీసీ కొత్త లోగో ఇదేనంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న పత్రికలు అదే లోగోను తమ పత్రికల్లో ముద్రించాయి. అయినా వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొణతం దిలీప్, హరీష్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే వీరితో పాటు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ అయిన ఉదయ్, బాలు యాదవ్, నాగేందర్ గౌడ్, దగ్గుబాటి రవి, బెజ్జంకికి చెందిన బండపల్లి సతీష్, ధర్మపురికి చెందిన సల్మాన్‌ఖాన్, కోటగిరి సుమన్, పెద్దపల్లికి చెందిన సదానందం, చెన్నూ రుకు చెందిన చింటుపై కేసులు పెట్టారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ



ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్ ఆ ప్రయత్నాల్లో భాగంగానే ఇవి చేస్తున్నారు.

### తూటాలకు ఎదురెళ్లినోళ్లం..భయపడేది లేదు

పార్టీలో యాక్టివ్‌గా ఉంటూ ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తున్న వారిని ఇలా కేసుల తో వేధిస్తున్నారు. కేసులకు భయపడి ఆపేస్తారని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టున్నారు. కానీ మేమంతా కేసీఆర్ తయారు చేసిన సైనికులం, ఉద్యమం చేసి లాఠీ దెబ్బలు తిని తూటాలకు ఎదురెళ్లినోళ్లం. ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు. మీరు మాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, జైళ్లలో వేసినా వెనక డుగు వేసేది లేదు. తప్పుడు కేసులతో తాత్కాలికంగా మీకు సంతృప్తి కలగొచ్చు. కానీ నిజం బయటకు వచ్చినప్పుడు ప్రజలు రేవంత్ రెడ్డి సర్కారు మొహంపై ఉమ్మేయడం మాత్రం ఖాయం. మా నాయకులను, కార్యకర్తలను, సోషల్ మీడి యా వారియర్స్‌ను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు.

మేం తప్పు చేయడం లేదు. వాస్తవమేంటో న్యాయస్థానా ల్లోనే తేల్చుకుంటాం. మిమ్మల్ని దోషులుగా నిలబెడతాం. ఎవరికీ అధికారం శాశ్వతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. దమ్ముంటే ఇచ్చిన హామీలు చెప్పిన సమయంలోగా నెరవేర్చి రైతులు, ప్రజల మన్ననలు పొందండి. వడ్లు కొనమని కన్నీళ్లతో రోడ్డెకిన రైతు గోస విని వారి కన్నీళ్లు తుడవండి. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ అని గద్దెనెక్కిన వాళ్లు మరవొద్దు అని సూచించారు.

# జగన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

- హింసకు తెరలేపి గెలవాలని వైసీపీ నేతలు ప్లాన్ చేశారు
- మాచర్ల, తిరుపతి, తాడిపత్రి, నరసరావుపేట ఘటనలే ఉదాహరణ
- పిన్నెల్లిని కావాలనే తప్పించారు.. నామమాత్రపు కేసులు పెట్టారు
- ఆయనపై 307 సెక్షన్ పెట్టి ఉంటే బెయిలు వచ్చేది కాదు
- డీఎస్పీ చైతన్య వంటి వారి అండతో వైసీపీ నేతలు రెచ్చిపోయారు
- జూన్ 4న టీడీపీ కూటమి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయం
- వైసీపీ నేతలు రాష్ట్రం విడిచి పారిపోవడం తథ్యం
- ఇకనైనా అధికారులు భయం నుంచి బయటకు రావాలి
- కౌంటింగ్ సక్రమంగా జరిగేందుకు సహకరించాలి
- శాసనమండలి సభ్యులు మహ్మద్ ఇక్బాల్



**మంగళగిరి, మహానాడు:** జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే రాష్ట్రంలో డబ్బుల పందేరం తో పాటు అరాచకం సృష్టించి ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని ప్లాన్ చేశాడని ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ విమర్శించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2019లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి. ఎక్కడా గులకరాళ్ల దాడి జరగలేదు. కోడి కత్తిపోట్లు లేవు. ప్రతిపక్షంలో ఉన్న జగన్ పాదయాత్ర నిర్వహించినా ఎక్కడికి వెళ్లినా ఎక్కువ భద్రతను అప్పటి ప్రభుత్వం కల్పించింది. నేడు జగన్‌రెడ్డి, ఆయన తొత్తులు ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ గెలుపే లక్ష్యంగా టీడీపీ నేతలపై దాడులు, హింసకు తెగబడ్డారు. పల్నాడు, తిరుపతి, చంద్రగిరి, నరసరావుపేటలతో పాటు చాలా చోట్ల విధ్వంసం, రక్తపాతం సృష్టించారు. పిన్నెల్లి అరాచకం ప్రజలందరూ చూసినా గుర్తు తెలియని వ్యక్తులని 324 కేసు పెట్టడం దారుణం. వెంటనే 307 కేసు పెట్టి ఉంటే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదు. వైసీపీ గుండాల అరాచకంతో శేషగిరిరావు ఊరివిడిచి పొలాల్లో ఉంటున్న పరిస్థితి వచ్చింది. శేషగిరిరావును హత్య చేయాలని చూసినా కేసు పెట్టలేదు. మాచర్లలో ప్రజలు భయాందోళనలో ఉన్నారు.

పిన్నెల్లి దౌర్జన్యంగా 74 పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులకు తెగబడ్డారు. వైసీపీ దాడులతో 100 ముస్లిం కుటుంబా లు సొంత ఊరు విడిచిపోయారు. బీసీ వ్యక్తి చంద్రయ్యను సినిమా తరహాలో దారుణంగా గొంతుకోసి చంపారు. పిన్నెల్లి రామకృష్ణ మంత్రి పదవి ఆశించి రాకపోవడంతో జగన్ రెడ్డి పిన్నెల్లికి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. దీంతో పిన్నెల్లి ఇష్టా నుసారంగా దోచుకున్నాడు. దాదాపు రూ.2000 కోట్లు కొల్లగొట్టాడు. నియోజక వర్గంలో రెచ్చిపోయాడు. అడ్డు అదుపు లేకుండా బరితెగించి ప్రవర్తించాడు. తెలంగాణ బార్డర్‌లో చెక్‌పోస్టులు పెట్టి కమీషన్లు దండుకున్నాడు.

జగన్‌రెడ్డి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశాడు. పోలీసులు, రెవెన్యూ డిపార్ట్ మెంట్లలో తాబేదారులను నియమించుకుని ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. ప్రజాస్వామ్యంగా గెలవలేమని భావించి దండుకున్న డబ్బులను పంచి గెలవాలని కుట్ర చేశాడు. ఎర్రగొండపాలెం, పుంగనూరులో చంద్రబాబుపై దాడులు చేయించి మళ్లీ టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టారు. రాష్ట్రంలో తాము మాత్రమే ఉండా లని ఎన్నికలు జరగనివ్వకూడదని వైసీపీ నేతలు యత్నిం చారు. లేని కారుచిచ్చు రగిల్చి రక్తపాతాన్ని సృష్టించారు. డీఎస్పీ చైతన్య లాంటి అధికారులు వంత పాడటంతో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. టీడీపీ సానుకూల పరులు సొంత ఊరు విడిచిపోయిన పరిస్థితికి తెచ్చారు.

రక్తపాతం సృష్టించిన పిన్నెల్లి లాంటి నేతలను సౌమ్య శీలులు అంటున్న జగన్ రెడ్డి విజ్ఞత ఏమనాలో అర్థం కావడంలేదు. 2019 నుంచి 2024 వరకు ఇసుక, మద్యంలో దోపిడీలపై రికార్డులను దగ్ధం చేయకుండా ఈసీ చర్యలు తీసుకోవాలి. కిందిస్థాయి పోలీసులు భయపడకుండా ఎన్నికల కమిషన్ మనో ధైర్యం కల్పించాలి. వారు డ్యూటీలకు వెళితే తిండిలేని పరిస్థితి ఉంది. శాంతిభద్రతలను కలెక్టర్లు, తహసీల్దార్లు కూడా కాపాడాలి. ఇలాంటి ఘటనలపై వెంటనే స్పందిం చి 307 సెక్షన్‌లను పెట్టించాలి.

అధికారులను మార్చారంటూ వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. 2019లో కూడా అధికారులను మార్చారు. అప్పుడు ఎటువంటి గొడవలు జరగలేదు. కానీ, నేడు వైసీపీ ప్రభుత్వంలో ఉన్న సీఎస్ పంపిన జాబితాలో నియమించిన అధికారులే విధుల్లో ఉన్నారు. అయినా టీడీపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. వాలంటీర్లను కూడా అడ్డుపెట్టుకుని గెలవాలనుకు న్నా రు. దౌర్జన్యాలు, అధికారుల సహకారంతో గెలవాలనుకున్న వైసీపీ ప్లాన్ బెడిసి కొట్టడంతో హింసకు తెరలేపారు. పిన్నెల్లి, పెద్దారెడ్డి లాంటి వేటగాళ్లకు మద్దతు తెలుపుతున్న జగన్ రెడ్డి పాలన వద్దని.. ప్రజలకు మేలు చేసే నాయకులు కావాలని జనం చంద్రబాబును గెలపించాలని డిసైడ్ అయ్యారు. జగన్ రెడ్డి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించి బైజూస్‌కు వేల కోట్లు కట్టబెట్టి కమీషన్లు దండుకున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నాడు. 2019లో చంద్రబాబు ప్రజల తీర్పును ఆమోదించారు. నేడు వైసీపీ నేతలు ఓటమి భయంలో హింసకు పూనుకున్నారు. జూన్ 4న బాక్సులు బద్దలయ్యేలా ప్రజా ఆమోదంతో టీడీపీ అఖండ మెజార్టీతో గెలవబోతోంది. అధికారులు భయపడాల్సిన అవసరంలేదు. లీవ్‌లు పెట్టుకుని వెళ్లాల్సిన అవసరం లేదు. అధికారులను బెదిరిస్తున్న నాయకు లు నాలుగవ తేదీ తరువాత కనిపించరు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలి.

వైసీపీ నేతల ముసలి కన్నీరును ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. టీడీపీ కూటమి 140 నుంచి 150 సీట్లతో అధికారంలోకి రాబో తుంది. అధికారులు తప్పులు చేయకుండా ఎన్నికల కౌంటింగ్ దగ్గర నిర్భయంగా పనిచేయాలి. దాడులు చేసే వారిని ముందే పసిగట్టి శిక్షించాలి. ఒత్తిడిలో ఉన్న అధికారులు బయటకు రావాలి. జూన్ 4 తర్వాత మంచిరోజులు వస్తాయి.

# త్వరలో అమరావతి అమరవీరుల స్మారక స్థూపం

- గౌరవ అధ్యక్షుడిగా యలమంచిలి ప్రసాద్
- బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య



**అమరావతి, మహానాడు:** ప్రజా రాజధాని అమరావతి ఉద్యమ స్ఫూర్తి చిహ్నంగా రాజధాని ఉద్యమంలో అమరులైన అమరావతి అమరవీరుల పేరిట స్మారక స్థూపం నిర్మించబోతున్నట్లు అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చికాగోకు చెందిన ఎన్ఆర్ఐ యలమంచిలి ప్రసాద్ గౌరవ అధ్యక్షుడిగా అమరవీరుల స్మారక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజధాని ఉద్యమానికి బాసటగా నిలిచిన రాజకీయ పార్టీల పెద్దలు, ఉద్యమంలో భాగస్వాములుగా ఉన్న అన్ని జేఏసీలు, మద్దతు ఇచ్చిన మేధావుల సూచనలతో నిర్మాణ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. స్థూపానికి స్థల సేకరణ, ఆకృతి వంటి అంశాలపై అభిప్రాయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మారక స్థూపం కార్యక్రమంలో పాలుపంచుకునే వారు తమ అభిప్రాయాలను, సలహాలను 9849792124 వాట్సాప్ నెంబరుకు పంపాలని సూచించారు.

## రాజమండ్రిలో ఫుడ్ ఎక్స్‌పో

**రాజమండ్రి, మహానాడు:** నగరంలో శుక్రవారం ఫుడ్ ఎక్స్‌పో జరిగింది. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.వి.స్వామి, సెక్రటరీ నాగరాజు, రాజమండ్రి సుబ్బరాజు, సిటీ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రాజు, సెక్రటరీ రాయుడు వెంకటస్వామి(బాబ్జి), హోటళ్ల యజమానులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 25, మే 2024

## రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవంతో
# వైసీపీ భూస్థాపితం

- జూన్ 4న ప్రజా తీర్పుతో, కూటమి విజయంతో స్పష్టం కాబోతోంది
- పిన్నెల్లి అహంకారాన్ని మాచర్ల ప్రజలు నిశ్శబ్ద విప్లవంతో అణిచివేశారు
- ఇది అర్థమయ్యే పోలింగ్ బూత్‌లో ఈవీఎం బాక్స్‌ను ధ్వంసం చేశాడు
- 22 ఓట్లు టీడీపీకి, 6 ఓట్లు వైసీపీకి పడటంతో విధ్వంసానికి తెరలేపాడు
- సెన్సిటివ్ బూత్‌లలో కేంద్ర బలగాలు ఉంటే ఆయనను కాల్చేసేవారు
- రాష్ట్రంలోని మిగిలిన 174 నియోజకవర్గాల్లోనూ నిశ్శబ్ద విప్లవం వచ్చింది
- జగన్‌రెడ్డి అహంకార, అరాచక, నేరపూరిత ప్రభుత్వాన్ని కూలదోశారు
- వైసీపీకి ఏజెంట్లుగా కూర్చోవడానికి జనం దొరకక భయపడుతున్నారు
- ఇక లండన్‌లోనే జగన్ రెడ్డి మకాం.. పెద్ద భవనం కొన్నట్లు తెలిసింది
- తప్పుడు వాగుడు వాగుతున్న అంబటి, సజ్జల నోర్లు అదుపులో పెట్టుకోవాలి
- కొంతమంది అధికారులు జగన్ సేవలో తరించాలని తపన పడుతున్నారు
- తెలిసి తప్పు చేసిన ఎవరినీ కూడా వదిలేది లేదని బాబు ఆజ్ఞగా చెబుతున్నా
- అమరావతికి శంకుస్థాపన చేసిన చోటే ప్రమాణ స్వీకారం జరగాలని ఆకాంక్ష
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



**మంగళగిరి, మహానాడు:** రాష్ట్రంలో వచ్చిన నిశ్శబ్ద విప్లవం వైసీపీ అహంకార, అరాచక, హింసాత్మకమైన రాక్షస పాలనను పాతిపెట్టిందని జూన్ 4న ఇది స్పష్టం అవుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శు క్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. మాచర్లలో నిశ్శబ్ద విప్లవంతో పిన్నెల్లి అరాచకాన్ని ఆ నియోజకవర్గ ప్రజలు అణిచివేశారని తెలిపారు. దాన్ని జీర్ణించుకోలేకే పిన్నెల్లి విధ్వంసానికి తెరలేపి ఈవీఎం బాక్సులను పగలగొట్టాడని పేర్కొన్నారు. పిన్నెల్లి పగులగొట్టిన ఈవీఎం బాక్సు నుంచి పడిన స్లిప్పుల్లో 22 ఓట్లు టీడీపీకి, 6 ఓట్లు వైసీపీకి పడ్డాయి. అందుకే ఓటమి భయంతో పిన్నెల్లి విధ్వంసానికి తెరలేపాడని తెలిపారు.

### కేంద్రబలగాలుంటే కాల్చేసేవారు

నిశబ్ద విప్లవం రాష్ట్ర వ్యాప్తంగా జగన్ రెడ్డి నిర్మించుకున్న నేర సామ్రాజ్యాన్ని కూలదోసింది, భస్మీపటలం చేసింది, అణిచివేసింది. జగన్ రెడ్డి వికృత పరిపాల నకు స్వస్తి పలికింది. జగన్ రెడ్డి పాలనలో ఏ వర్గం సంతోషంగా లేరు. సెన్సిటి వ్ బూత్‌లలో ఎలక్షన్ కమిషన్ కేంద్ర బలగాలను నియమించినట్లు అయితే మాచర్లలో విధ్వంసం సృష్టించిన పిన్నెల్లిని కాల్చిపారేసేవారు. పిన్నెల్లి రెక్కలు విరిచి పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లేవారు. సెన్సిటివ్ బూత్ అని తెలిసినా అక్కడ సెంట్రల్ ఫోర్స్ పెట్టలేదంటే అది ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యమా? లేదా లోకల్ పోలీసు అధికారుల నిర్లక్ష్యమా? లేక పిన్నెల్లి ప్రోద్బలంతో నియమించలేదా? సెంట్రల్ ఫోర్స్‌ను ఎన్ని బూత్‌ల వద్ద పెట్టారో వారిని ఎలా ఉపయోగించారో మాచర్ల పోలీసులు చెప్పాలి.

### స్పష్టమైన మెజార్టీతో గెలవబోతున్నాం

పిన్నెల్లి పవిత్రుడని, ఏ నేరం చేయని అమాయకుడని, జగన్ రెడ్డికి ఇష్టమైన వాడని, ఈవీఎం బాక్సులు బద్దలు కొట్టడని సజ్జల బుకాయిస్తున్నాడు. ఇంకా మీకు ఎందుకు ఈ మేకపోతు గాంభీర్యం. మాచర్లలో నిశ్శబ్ద విప్లవం జరిగింది. ఆ విప్లవమే పిన్నెల్లి అరాచకాలను పాతిపెట్టింది. వైసీపీకి ఏజెంట్లుగా కూర్చోవడానికి జనం దొరకడం లేదు. ఏజెంట్లుగా కూర్చోవాలంటేనే భయపడుతు న్నారు. స్పష్టమైన మెజార్టీతో టీడీపీ గెలవబోతుంది. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఇప్పటికే కొంత మంది వైసీపీ నాయకులు పారిపోయారు. అండర్ గ్రౌండ్‌కు వెళ్లి దాక్కున్నారు. పోలీసులు కూడా మారిపో యారు. పోలీసులు చట్టాన్ని అనుసరిస్తున్నారు. బాక్సులు పగలగొడితే రీ పోలింగ్ అడగలేదని సజ్జల రామకృష్ణారెడ్డి అవగాహన లేకుండా పచ్చి అబద్దాలు ఆడుతున్నాడు. మాచర్లలో నాలుగు బూత్‌లు, సత్తెనపల్లిలో 6, దర్శిలో 5, ఒంగోలు 5, శ్రీకాళహస్తి 1, చిత్తూరు 1, మదనపల్లి 1, అనంతపురం అర్బన్ 7, పుట్టపర్తి 2 చోట్ల కలిపి మొత్తం 31 బూత్‌లలో రీపోలింగ్ అడిగితే సజ్జల రీ పోలింగ్ అడగలేదనడం సిగ్గుచేటు.

### జగన్ ఇక్కడే ఉంటారని చెప్పగలరా?

ఎంతకాలం అబద్దాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తారు? ఇలాగే బుద్ధి లేకుం డా మాట్లాడుతారా? జగన్ రెడ్డి మకాం లండన్‌కు మారనుందా? లండన్‌లో పెద్ద భవనం కొన్నట్లు తెలిసింది. అదికూడా ఆయనే చెప్పాలి. ఇక్కడ ఓడిపోయి న తరువాత జగన్ రెడ్డి ఇక్కడ నుంచి ఎగిరిపోయి లండన్ ప్యాలెస్‌లో వాలిపో తారు. జగన్ రెడ్డి ఇక్కడే ఉంటారని చెప్పగలరా సజ్జల గారు? వైసీపీ నేతలకు ఏదైనా పని ఉంటే వారు లండన్ వెళ్లాలే కానీ, జగన్ రెడ్డి ఇక్కడికి రారు. వైసీపీ నేతలే చెప్పాలి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే మీ జగన్ ఇక్కడే ప్రతిపక్ష నేతగా ఉంటారా అనేది.

### జగన్ రెడ్డి సేవ నుంచి బయటకు రావాలి

ఇంకా కొంతమంది అధికారులు జగన్ రెడ్డి సేవలో తరించాలని తపన పడుతు న్నారు. ఇకనైనా వారు బయటకు రావాలి. ఆ పాపపు కూపం నుంచి బయటప డాలి. తెలిసి తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలేది లేదని టీడీపీ అధినేత నా ద్వారా మీకు తెలియజేయమన్నారు. కాబట్టి అధికారులు ఇప్పటికైనా చట్టబద్ధంగా పనిచేయాలి. సజ్జల, అంబటి లాంటి వైసీపీ నేతలు పిచ్చివాగుడును కట్టిపెట్టాలి. టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తుంది. అమరావతికి ప్రధాని వచ్చి రాజధాని కోసం ఎక్కడైతే శంకుస్థాపన చేశారో అక్కడే ముఖ్యమంత్రిగా చంద్రబా బు ప్రమాణ స్వీకారం చేయాలని నేను కోరుకుంటున్నా అని వ్యాఖ్యానించారు.

# అవినీతిని ప్రశ్నిస్తే కేసులు పెడతారా?

- ఆరోపణలు వాస్తవం కాదంటే సమాధానం చెప్పాలి
- భయపడేది లేదు..ప్రజల కోసం దేనికైనా సిద్ధం
- రేవంత్, ఉత్తమ్‌పై బీజేపీ ఎమ్మెల్యేల ధ్వజం



**హైదరాబాద్, మహానాడు:** ప్రభుత్వం అవినీతి, అక్రమాలను బీజేపీ శాసనసభాపక్ష నేతగా ప్రశ్నిస్తే కేసులు పెడతారా అంటూ బీజేపీ ఎమ్మెల్యేలు ఫైర్ అయ్యారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడారు. ఆధారాలతో రాష్ట్ర సర్కార్ అవినీతి, అక్రమానులను బయటపెడితే సమాధానం చెప్పాల్సిన సంబంధిత శాఖ మంత్రి ముఖం చాటేశారని, అధికారులతో సమాధానం చెప్పించి దాటవేసే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. చట్టపరమైన చర్యలు తీసు కుంటామని, కార్యకర్తలతో కేసులు పెట్టించడం అరాచకమని మండిపడ్డారు. మా శాసనసభాపక్ష నేత ప్రభుత్వం చేసిన అవినీతి ఆరోపణలు వాస్తవం కాదంటే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కేసులకు, చట్టపరమైన చర్యలు బీజేపీ నాయకులు ఎప్పుడు భయపడరని హితవుపలికారు. ప్రజాగొంతుకగా, ప్రతిపక్ష నేతగా సర్కార్ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్న బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్‌రెడ్డిపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రజాపాలనంటే అవినీతి, అక్రమాలు, దోచుకోవడం, దాచుకోవడమేనా? దానిని ప్రశ్నిస్తే కేసులు, బెది రింపులేనా? ఎన్ని కేసులైనా, ఎన్ని బెదిరింపులైనా బీజేపీ నేతలు భయపడదని హెచ్చరించారు.

అన్నం పెట్టే అన్నదాతలను, రేషన్ బియ్యంతో కడుపునింపుకునే నిరుపేదలను కూడా ఈ సర్కార్ పెద్దలు వదల కుండా దోపిడీ చేయడం దారుణమని దుయ్యబట్టారు.

# సీఎం రేవంత్ జోకర్, ఫేక్ న్యూస్ పెడ్లర్

- ఎందుకు జైల్లో పెట్టకూడదో చెప్పాలి
- ఎక్స్ వేదికగా కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డిపై ఎక్స్ వేదికగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. రేవంత్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. నా బంధువుకు వెయ్యి కోట్ల కోవిడ్ డ్రగ్ కాంట్రాక్ట్ వచ్చిందని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు. సచివాలయంలో నిజాం ఆభరణాలను నేను తవ్వినట్లు రేవంత్ రెడ్డి అనే జోకర్ నకిలీ కథనాన్ని సృష్టించాడు. కేంద్ర హోంమంత్రి అమి త్ షా ఫేక్ వీడియోను దుష్ప్రచారం చేయించాడు.

సీఎం హోదాలో ఉస్మానియా యూనివర్సిటీ ఫేక్ సర్క్యులర్ పోస్ట్ చేశాడు. ఇలాంటి ఫేక్ న్యూస్ పెడ్లర్ అయిన రేవంత్‌రెడ్డిని జైల్లో ఎందుకు పెట్టకూడదో చెప్పాలని ట్వీట్ చేశారు.



# బోగస్ మాటల రేవంత్‌కు బుద్ధి చెప్పండి

- కాంగ్రెస్ పట్టభద్రుల అభ్యర్థి చేసేవి లంగా పనులే
- ఆయనపై 56 కేసులు... చట్టసభల్లోకి రానివ్వొద్దు
- మోసపోతే గోస పడుతామని ఆనాడే చెప్పాం
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్

**నకిరేకల్, మహానాడు:** నల్గొండ జిల్లా నకిరేకల్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం జరిగిన సభకు ముఖ్యఅతిథులుగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### విచక్షణతో ఓటేయాలి

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో విచక్షణతో ఓటయాలని పిలుపు నిచ్చారు. రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. ధాన్యం బోనస్ విషయంలో మాట తప్పిండు. సన్న వొడ్లకు మాత్రమే బోనస్ అంటూ బోగస్ మాటలు మాట్లాడుతు న్నాడు. ఆరు గ్యారంటీలతో అభూత కల్పనలు చెప్పి అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు సరైన బుద్ధి చెప్పా లని కోరారు. విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదు. ఓట్లప్పుడు మాత్రమే రైతు బంధు ఇస్తుండు. మహిళలకు 2,500 ఇస్తా అని మోసం చేసిండు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా జాబ్‌లు ఇచ్చామంటూ అబద్ధాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ భర్తీ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ అబద్ధాలు అడుతున్నాడని మండిపడ్డారు.

### కాంగ్రెస్ అభ్యర్థిపై 56 కేసులు..చేసేవి లంగా పనులే

బీఆర్‌ఎస్ పట్టభద్రుల అభ్యర్థి రాకేష్‌రెడ్డి విద్యావంతుడు.. కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్, అబద్ధాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అమ్మా యిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగా పనులే.. చట్టసభల్లోకి రాకుండా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జీవో 46ను రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో సిద్ధం చేశాం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవో రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్లు బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేష్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తది తరులు పాల్గొన్నారు.



## బీసీలకు రిజర్వేషన్లు తేల్చాకే
# స్థానిక ఎన్నికలు

- లేకుంటే మిలియన్ మార్చ్ తరహా ఉద్యమం
- ముస్లింలకు ఓబీసీ కోటా రద్దు హర్షణీయం
- బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీసీ కమిషన్ ద్వారా కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని లేఖ విడుదల చేసిందని, మొదటి అసెంబ్లీ అయిపోయినా ఇంతవరకు అమలు చేయలేదని బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు తేల్చ కుండా స్థానిక ఎన్నికల కు వెళ్లడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలు సాధనకు అవసరమైతే మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమిస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వద్దకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఏడాదికి బీసీ వెల్ఫేర్ కోసం 20 వేల కోట్లు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రతి నాయకుడి డీఎన్ఏలో బీసీ వ్యతిరేకతే ఉందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం ఉపకులాలకు ఓబీసీ కోటా రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పునివ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఆ తీర్పుని పాటించని మమతాబెనర్జీ సీఎం పదవి లో ఉండే అర్హత లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ తర్వాత వెస్ట్ బెంగా ల్‌లో రాజకీయంగా భారీ మార్పులు జరగబోతున్నాయని, బీజేపీ మెజారిటీ సీట్లు గెలవబోతుందని తెలిపారు.

# రికార్డులు మార్చి వైసీపీ నేతల భూ దోపిడీ

- ఫలితాలు వచ్చేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట, మహానాడు:** రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ రికార్డుల తారుమారుతో వైకాపా నాయకులు సాగిస్తున్న భూదోపిడీ ప్రమాదకర స్థాయికి చేరిం దని చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూముల కబ్జాలు, రెవెన్యూ రికార్డుల్లో మార్పులపై కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు, ఇటీవలి హైకోర్టు తీర్పు నేపథ్యంలో శుక్రవారం ఆయన స్పందించారు. రెవెన్యూ సిబ్బంది సాయంతో వెబ్‌ల్యాండ్‌లో ఇష్టానుసారం మార్పులు చేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు భూములు కొట్టేస్తున్నారని వాపోయారు. ఫలితాలు వచ్చే వరకు రెవెన్యూ రికార్డులలో మార్పులు, చేర్పులు చేయ కుండా అడ్డుకోవాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో భూముల విస్తీర్ణాన్ని సరిచూసుకుంటూ ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో పాటు వైకాపా నేతల భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 25, మే 2024

# బూతులు కావాలా... బిట్స్ ఫిలాని కావాలా?

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం
- రాకేష్‌రెడ్డి అవకాశాలపై ప్రొఫెసర్ నాగేశ్వర్ విశ్లేషణ



**ఖమ్మం, మహానాడు:**
నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరుగుతున్న ఎన్నికలపై ప్రొఫెసర్ నాగేశ్వరరావు తనదైన శైలిలో విశ్లేషణ చేశారు. ఈ ఎన్నికల క్యాంపెయిన్‌లో బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని స్పష్టంగా వివరించారు. ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి ఉన్న అడ్వాంటేజ్ ఆయన ఉన్నత విద్యావంతుడు, బిట్స్ ఫిలానిలో గోల్డ్ మెడలిస్ట్ కావడమేనని చెప్పుకొచ్చారు. బిట్స్ ఫిలాని అంటే దేశంలోని అన్నీ ఐఐటీలతో సరి సమానమైన విద్యాసంస్థ. అందుకే బీఆర్ఎస్ తన ప్రచారంలో అర్థమయ్యేలా ప్రశ్నిస్తున్నారు. బిట్స్ ఫిలానిలో చదివిన విద్యావంతుడు కావాలా...రోజూ బూతులు మాట్లాడే వారు కావాలా? బండ బూతులు మాట్లాడే వారిని పెద్దల సభకు పంపిస్తారా... ఉన్నత విద్యావంతుడిని పెద్దల సభకు పంపిస్తారా? అని ఆ పార్టీ నిర్వహిస్తున్న ప్రచార సరళిపై విశ్లేషించారు.

# సిఎస్‌ను ఎందుకు బదిలీ చేయడం లేదు?

## దేశానికి ఏం సంకేతం ఇస్తున్నారు?
## కూటమి నేతలు ప్రజలకు జవాబు చెప్పాలి

రాయలసీమలో 40 స్థానాల్లో విజయం సాధిస్తామని ప్రభుత్వంలో ఒక మంత్రి అంటున్నాడు. ఏ విధంగా అంటే.. ఏం చేసైనా గెలుస్తాం అంటున్నారు. ఇక్కడ ఒక విషయాన్ని సీరియస్‌గా గమనించాలి. రాయలసీమలో అనేకమంది ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, మేము కౌంటింగ్ వరకు డ్యూటీలో ఉండి విధులు నిర్వహించలేం..మాకు దీర్ఘకాలిక సెలవులు ఇప్పించండి.. అధికార పార్టీ నాయకుల నుంచి తీవ్రమైన బెదిరింపులు వస్తున్నాయంటూ ఢల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖలు రాశారు. ఒక నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్, ఫలితాల ప్రకటన తదితర విషయాల్లో ఆర్వోదే తుది నిర్ణయం. అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్వోగా ఎవరు ఉన్నారు? రెవెన్యూ శాఖలో పనిచేసే డివిజన్ స్థాయి అధికారులు అయిన డిప్యూటీ కలెక్టర్లు. వీరిలో ఎక్కువ మందికి అధికార పార్టీ అయిన వైసీపీ నాయకులతో




సన్నిహిత సంబంధాలు ఉంటాయి. ఏపీలో జరుగుతున్న పరిణామాలు నిశితంగా గమనిస్తే ఎవరికైనా ఈ విషయం తేలిగ్గానే అర్థం అవుతుంది. అఖిల భారత సర్వీసుల అధికారులు అయిన ఐఏఎస్ అధికా రులు కొంత నయం.

మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ విధులు నిర్వహించలే మంటున్న ఎన్నికల అధికారులను ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలని అంటు న్నారు. ఇది దేశద్రోహం కిందే లెక్క అని చెప్పారు. ఒకవేళ వీరి విజ్ఞప్తులపై కేంద్ర ఎన్నికల సంఘం ఎలా స్పందిస్తుంది? ఏ ధ్కెర్యంతో ప్రభుత్వంలోని రాయలసీమ ప్రాంతానికి చెందిన మంత్రి 40 స్థానాల్లో ఏ విధంగాన్కెనా విజ యం సాధిస్తున్నామంటున్నాడు. దీనిని తేలిగ్గా కొట్టి పారవేయకూడదు. దేశంలో ఎక్కడా లేని విధంగా పోలింగ్ తర్వాత ఏపీలో అధికార పార్టీ వైసీపీ ఎమ్మెల్యేలు ఆధ్వర్యంలో హింస జరుగుతున్నా, ఎన్ని వేల ఫిర్యాదులు పంపినా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని సీఈసీ ఇంతవరకు బదిలీ చేయలేదు. రాయలసీమలో ఆర్వోలు ప్రభుత్వంతో కుమ్మక్కై ఎన్నికల ఫలితాలను తారుమారు చేయగలరా? వారికి అంత ధ్కెర్యం ఎలా వచ్చింది. వెనుక ఎవరున్నారు? నిజంగా ఇలా జరిగితే రాష్ట్రం అగ్నిగుండం



కాకుండా ఉంటుందా?

మాచర్ల సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ జరుగుతున్న మే 13న ఈవీఎంను పగులగొడితే జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్వో తదితర అధికారులు ఏం చేస్తున్నారు? అతడు టీడీపీ ఎన్నికల ఏజెంట్ నంబూరి శేషగిరిరావును బెదిరించారు. వెంటనే ఆయన అను చరులు కత్తులతో తీవ్రంగా దాడి చేస్తే పోలీసులు ఎందుకు వారిపై హత్య కేసు నమోదు చేయలేదు? మాచర్లలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించిన ఆర్వో, జిల్లా కలెక్టర్, ఎన్నికల సంఘం ఉద్దేశ పూర్వకంగానే ఎమ్మెల్యే వ్యవహారం ఈ వారంరోజులూ రహస్యంగా ఉంచారా? ఢల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం అదేశాలు ఇచ్చే వరకు కూడా తీవ్రమైన నేరానికి పాల్పడ్డ పిన్నెల్లిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయలేదు అంటే పోలీస్ అధికారులు ఏ స్థాయిలో వైసీపీకి కొమ్ము కాస్తున్నారో అర్థం అవుతోంది. ఎమ్మెల్యేను ఎవరు రక్షిస్తున్నారు? వేళ్లన్నీ జవహర్‌రెడ్డి వైపే చూపిస్తున్నాయి. ప్రజల తీర్పును వమ్ము చేస్తే కసితో రగిలిపోతున్న ప్రజలు మౌనంగా చూస్తూ కూర్చుంటారా? శాంతి భద్రతలు అదుపు చేయగలరా?

విజయవాడలో దేశ ప్రధాని పాల్గొనే ఎన్నికల సభ ప్రాంగణాన్ని 'నో ఫ్లై జోన్' గా ప్రకటించారు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ అధికారులు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లతో కలిసి స్వయంగా విజయవాడలో దేశ ప్రధాని పాల్గొన్న ఎన్నికల సభలో నిబంధనలకు విరుద్ధంగా దుండగులు డ్రోన్లు ఎగురవేశారు. అంటే పోలీస్ అధికారులు శాంతి భద్రతల నిర్వహణ ఏపీలో ఏ స్థాయిలో అమలు చేస్తున్నారో అర్థం అవుతుంది. ఇంత జరుగుతున్నా కేంద్ర ఎన్నికల సంఘం/ కేంద్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిని ఎందుకు బదిలీ చేయడం లేదు? దేశానికి ఏం సందేశం ఇస్తున్నారు? ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలకు జవాబు చెప్పాలి?


**- వైవీ, రిటైర్డ్ తహసీల్దార్, ఖమ్మం**

# పిన్నెల్లిపై హైకోర్టు ఆంక్షలు ఇవే



**అమరావతి:** మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో భారీ షాక్ తగిలింది. మధ్యంతర బెయిల్ ఇస్తూ తీర్పు చెప్పిన హైకోర్టు ఆయన కదలికలపై మాత్రం కొన్ని ఆంక్షలు విధించింది. పిన్నెల్లి మాచర్లకు వెళ్ల కూడదని ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటు నియోజకవర్గ కేంద్రంలోనే వచ్చే నెల 6వ తేదీ వరకు ఉండాలని తెలిపింది. కౌంటింగ్ కేంద్రానికి వెళ్లేందుకు ఆ రోజు మాత్రమే అనుమతి ఇచ్చింది. ఈ కేసు విషయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో ఎలాంటి ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని పేర్కొంది.

## రామేశ్వరం కేఫ్..
# జర జాగ్రత్త!




**హైదరాబాద్, మహానాడు:**
ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో గడువు ముగిసిన, కలుషిత ఆహారాన్ని అందిస్తూ హెూటళ్లు, కేఫ్‌లు, రెస్టారెంట్లు భోజన ప్రియులను దోచుకుంటున్నాయి. వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. వేల రూపాయలు డబ్బు పెట్టి తింటునా నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారు. తాజాగా మాదాపూర్ రామేశ్వరం కేఫ్‌లో జరిగిన తనిఖీల్లో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. గడువు ముగుసిన 100 కిలోల మినపప్పు, 10 కిలోల పెరుగు, 8 లీటర్ల పాలు తనిఖీల్లో బయటపడ్డాయి. దాంతో అధికారులు చర్యలు చేపట్టారు.



# కౌంటింగ్‌కు సీఎస్ జవహర్‌రెడ్డిని పక్కన పెట్టాలి

- ఎన్నికల అధికారులతో సమీక్ష చేయించాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ నేతల వినతి

**అమరావతి, మహానాడు**
ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డిపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి శుక్రవారం టీడీపీ నేతలు వినతిపత్రం ఇచ్చారు. వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, పల్లె రఘునాథరెడ్డి సీఈవోను కలిసిన వారిలో ఉన్నారు. దేవినేని ఉమ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్‌కు సీఎస్ జవహర్‌రెడ్డిని పక్కన పెట్టాలని, ఎలక్షన్ కమిషన్ అధికారులతో కౌంటింగ్ నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. ఎన్ని టేబుళ్లలో కౌంటింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నట్లు వివరించారు. మాచర్ల ఘటనలో పిన్నెల్లి అనుచరులు టీడీపీ ఏజెంట్ తల పగులగొట్టారని, పోలీసులు సకాలంలో కేసులు పెట్టి ఉంటే పిన్నెల్లికి బెయిల్ వచ్చేది కాదని తెలిపారు. పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ నల్లమాడలో తమ ఏజెంట్లను వైసీపీ నేతలు బెదిరించారని చెప్పారు. శ్రీధర్‌రెడ్డి ప్రోద్బలంతో వాహనాలపై దాడులు చేశారని తెలిపారు.

# యూపీపీఎస్సీ చైర్మన్‌కు చంద్రబాబు లేఖ

- అధికారులకు పదోన్నతుల నిర్ణయంపై సమీక్షించాలి
- ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో సీఎస్ నిర్ణయం సరికాదు



**అమరావతి, మహానాడు:**
రాష్ట్ర కేడర్ అధికారులను ఐఏఎస్‌లుగా ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ప్రతిపాదనలు పంప డం నిబంధనలకు విరుద్ధమని, జూన్ 4న ఎన్నికల ఫలితాలు ఉన్నందు వల్ల పదోన్నతులు చేపట్టడం సరైన నిర్ణయం కాదని పేర్కొంటూ ఆ నిర్ణయాన్ని సమీక్షించాలని యూపీపీఎస్సీ చైర్మన్‌కు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుక్రవారం లేఖ రాశారు. మొండితనంతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లేనని పేర్కొన్నారు. ఈ పదోన్నతుల జాబితాలో ఉన్నవారు కూడా కేవలం సీఎంఓలో ఉన్నవారేనని తెలిపారు. జాబితా కూడా నిబంధనల ప్రకారం రూపొందించలేదని, సరైన విధానాలు అనుసరించకుండా పదోన్నతులు కట్టబెట్టేందుకు జాబితాను రూపొందించినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం హడావిడిగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టిందని, పారదర్శకత లేకుండా రూపొందించిన జాబితాను పున:పరిశీలించాలని, పదోన్నతుల అంశాన్ని జూన్ 7 తర్వాత చేపట్టేలా చూడా లని విజ్ఞప్తి చేశారు. లేఖ కాపీలను పర్సనల్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ, కేంద్ర ఎన్నికల సంఘం, ఎలక్షన్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపారు.

# కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- కిషన్‌రెడ్డి ప్రకటనను స్వాగతించిన జగ్గారెడ్డి
- ప్రభుత్వాలు కూల్చడంలో బీజేపీ ప్రొఫెసర్ అని వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహానాడు:**
కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి గాంధీభవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్లమెంటు ఎన్నికల ఫలితాల తరువాత కాంగ్రెస్‌లోకి వస్తున్నారని కిషన్‌రెడ్డి చేసిన ప్రకటనను స్వాగతించారు. ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆయన మాటలతో తెలిసింది. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు తమకు సంతోషాన్నిచ్చిందని తెలిపారు. కిషన్‌రెడ్డికి వరి పంటపై అవగాహన లేదని, ధాన్యం మద్దతు ధర నిర్ణయిం చేది కేంద్రమేనని తెలుసుకోవాలని హితవుపలికారు. ప్రభుత్వాలను పడగొట్టడం లో బీజేపీ ప్రొఫెసర్ లాంటిదని, ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చలేదని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్న నమ్మ కం ఆ పార్టీలో పోయిందని వ్యాఖ్యానించారు.




# బిగ్ బాస్కెట్‌లో గడువు తీరిన వస్తువులు

- అధికారుల తనిఖీల్లో గుర్తింపు
- తాత్కాలికంగా లైసెన్స్ రద్దు

**హైదరాబాద్:**
కొండాపూర్ మసీదు బండలోని బిగ్ బాస్కెట్ గోడౌన్‌లో శుక్రవారం తనిఖీల్లో గడువు తీరిన వస్తువులను ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. చికెన్ మసాలా, చికెన్ సాసేజ్లు, పిజ్జా చీజ్, పన్నీర్, ఐస్‌క్రీమ్‌లు, పాల సీసా లు, థిక్ షేక్స్, ఇతర వస్తువులను కనుగొన్నారు. నిర్వాహకులకు నోటీసు లిచ్చిన అధికారులు తాత్కాలికంగా లైసెన్సును రద్దుచేశారు. వినియోగ దారులు వస్తువులపై గడువు తేదీని చెక్ చేసుకోవాలని సూచించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 25, మే 2024



## నెహ్రూ ముఖంపై స్వామి విదేహ్ ఎందుకు కొట్టారు?



నెహ్రూ ముఖంపై స్వామి విద్యానంద్ విదేహ్ గట్టిగా కొట్టారు. కారణం.. లినెహ్రూ తన ప్రసంగంలో "హిందూ ఆర్య సమాజ్" ప్రజలు భారతదేశంలోని శరణార్థులని చెప్పారు. ఆ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన లేచి వేదికపైనే నెహ్రూను గట్టిగా కొట్టి మైక్ లాక్కొని ఆర్యసమాజ్ వాసులు శరణార్థులు కాదని, వారు మన పూర్వీకులేనని, ఈ దేశానికి మూలవాసులని అన్నారు. మీ స్వంత పూర్వీకులు "అరబిక్", మరియు "అరబ్" రక్తం మీ శరీరంలో ప్రవహిస్తోంది. మీరు ఈ గొప్ప దేశానికి అసలైన వాసులు కాదు.. శరణార్థులు" అన్నారు.

(ఫోటోగ్రాఫర్ తన ప్యాంట్‌లో ఫిల్మ్ రీల్‌ను దాచుకుని అతి కష్టం మీద ఉంచుకున్న ఫోటో ఇది)

- పుల్లర్కాట్ దిలీప్

## రేవ్ పార్టీ కేసులో ఇద్దరు పోలీసులకు మెమోలు

బెంగళూరు: రేవ్ పార్టీ కేసులో చర్యలు చేపట్టిన బెంగళూరు పోలీస్ ఉన్నతాధి కారులు మరో ఇద్దరు పోలీసులకు మెమో జారీ చేశారు. డిప్యూటీ ఎస్పీ, ఎస్సై వివరణ ఇవ్వాలని ఎస్పీ మల్లిఖార్జున్ మెమో ఇచ్చారు. విధుల్లో నిర్లక్ష్యం వహిం చిన ఏఎస్సై నారాయణస్వామి, కానిస్టేబుళ్లు దేవరాజ్, గిరీష్‌పై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. రేవ్ పార్టీపై సమాచారం ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహ రించినందుకు వారిని సస్పెండ్ చేశారు.

## ఆరుగురు మైనింగ్ అధికారులపై వేటు

- మాతృసంస్థకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్: గనులు, భూగర్భ శాఖలో డిప్యుటేషన్‌పై జీఎంలుగా పనిచేస్తున్న పాండు రంగారావు, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, ప్రాజెక్టు ఆఫీసర్లు దశరథం, తోట శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లను మాతృసంస్థలకు బదిలీ చేస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. అధికారుల అవినీతిపై ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి చర్యలు తీసుకుంది.

## శ్రీవారిని దర్శించుకున్న టీడీపీ నేత రాజేంద్రప్రసాద్

తిరుమల, మహానాడు: తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ శుక్రవారం తిరుమల శ్రీవారి ని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, కూటమి గెలిచి ముఖ్యమంత్రిగా చంద్రబాబు జూన్ 9న



ప్రమాణస్వీకారం చేయాలని మొక్కుకున్నట్లు చెప్పారు. ఆయన వెంట సింగంశెట్టి సుబ్బరామయ్య, చుక్క ధనుంజయ్ యాదవ్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను అధికారులు



విడుదల చేశారు. మూడు విడతల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ఉంటుందని వివరించారు. జూన్ 27 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. జూన్ 30 నుంచి మొదటి విడత వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాల్సి ఉంది. జూల్కై 12న తొలి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు పూర్తి చేయనున్నారు. జూన్ 19 నుంచి ఇంజినీరింగ్ రెండోవిడత కౌన్సెలింగ్ జరగనుంది. జూల్కై 24న ఇంజినీరింగ్ రెండోవిడత సీట్ల కేటాయింపు పూర్తి కానుంది. జూల్కై 30 నుంచి ఇంజినీరింగ్ తుదివిడత కౌన్సెలింగ్ జరగనుంది. ఆగస్టు 5న తుది విడత సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు.

## కౌంటింగ్ రోజైనా భద్రతకు భరోసా ఇవ్వాలి

- ఎన్నికల కమిషన్ తగిన ఏర్పాట్లు చేయాలి
- వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు

వినుకొండ, మహానాడు: పోలింగ్ రోజు హింసాత్మక ఘటనల అనుభవాల నేపథ్యంలో కౌంటింగ్ రోజైనా భద్రతకు ఎన్నికల సంఘం, పోలీస్ వ్యవస్థ భరోసా ఇవ్వాలని వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. మరీ ముఖ్యంగా పల్నాడు జిల్లా సహా సమస్యాత్మక ప్రాంతాల్లో ఈసీ ఇప్పటినుంచే చర్యలు తీసుకోకపోతే వైసీపీ రౌడీమూకలు చెలరేగి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విధుల నుంచి తప్పించమని కోరుతున్న రిటర్నింగ్ అధికారుల విజ్ఞప్తులే ఇందు కు నిదర్శనమన్నారు. తాడిపత్రి రిటర్నింగ్ అధికారి సెలవుపై వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. రిటర్నింగ్ అధికారులకే ఈ దుస్థితి ఉంటే ఇక ఎన్నికల సంఘం, పోలీసులు ఏం



చేస్తున్నారనుకోవాలని ప్రశ్నించారు. కౌంటింగ్ రోజు ఒక్క చిన్న అవాంఛనీయ ఘటనకు ఆస్కారం లేకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.



## మోడీది నియంతృత్వ పోకడ

- ఇండియా కూటమితోనే దేశ సర్వతోముఖాభివృద్ధి
- దేశ ప్రజలు సొంత సమస్యల పరిష్కారం పై ఆసక్తిగా ఉన్నారు, మార్పును కోరుకుంటున్నారు
- పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మూడవరోజు ప్రచారం

ఫరీద్‌కోట్ : ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సుస్థిర ఆర్థిక విధానాలతో దేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యమిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన ఫరీద్ కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మీడి యాతో మాట్లాడారు. అనంతరం పలు సమావేశాల్లో ప్రసం గించారు. వరుసగా మూడవ రోజు డిప్యూటీ సీఎం ఫరీద్‌కోట్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ముకాం వేసి ప్రచార నిర్వహిస్తున్నారు. మరోవైపు పార్టీ నేతలను సమన్వయం చేస్తూ సభలు నిర్వహి స్తున్నారు. స్థానిక ఓట్లతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకుంటున్నారు.

మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరించిన పక్షపాత వైఖరి, వేధింపుల మూలం గానే మన దేశం నుంచి అనేక ప్రైవేటు పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. కరెన్సీ నోట్ల రద్దు, జీఎస్టీ భారం, ఆకస్మిక లాక్ డౌన్ దేశంలోని కొద్దిమంది పారిశ్రామికవేత్తలకు అను కూలంగా వ్యవహరించడం వంటి మోడీ ప్రభుత్వ తప్పిదాల మూలంగా దేశ ఆర్థిక అభివృద్ధి దెబ్బతిందని పేర్కొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆర్థిక రంగం అభివృద్ధితో పాటు పెట్టు బడులు భారీగా తరలివచ్చాయని వివరించారు.

మోడీ ప్రభుత్వం తీరుతో పారిశ్రామికవేత్తల్లో పెట్టుబడు దారులుఏర్పడిన అపనమ్మకాన్ని ఇండియా కూటమి ప్రభుత్వం తొలగిస్తుందని చట్టబద్ధమైన పాలనతో అందరి విశ్వాసాన్ని పొందుతుందని తెలిపారు. ఇండియా కూటమి ప్రభుత్వం వస్తే దేశ ఆర్థిక రంగం ఒడిదుడుకులకు గురవుతుందని స్టాక్ మార్కెట్లు పతనమవుతాయంటూ బిజెపి నేతలు పెట్టుబడి దారుల్లో భయాందోళనలు రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు.

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేం దుకు దేశ ప్రజలు ఆసక్తిగా ఉన్నారు, మార్పును కోరుకుంటున్నారని వివరించారు. విద్వేష రాజకీయా లతో దేశం విసిగిపోయింది, ఇప్పుడు సొంత సమ స్యల పరిష్కారానికి ఓటర్లు మానసికంగా సిద్ధమయ్యారని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం రైతులు కనీస మద్దతు ధర కోసం రుణ మాఫీ కోసం మహిళలు ఆర్థిక స్వాతంత్రం భద్రత కోసం కార్మికులు వేతనాల రక్షణ కోసం ఓట్లు వేస్తున్నట్టు స్పష్టమైం దన్నారు. ప్రజల మధ్యన శత్రుత్వాన్ని రాష్ట్రాల మధ్యన విద్వేషాలను పెంచేలా ప్రధాని మోడీ ప్రసంగాలు ఉన్నాయని ఆక్షేపించారు.

మోడీ అన్నీ తానై మొత్తం దేశాన్ని నడపాలని అనుకోవడం నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం వంటి హామీలను బిజెపి నెరవేర్చలేకపోయిందన్నారు. రిజర్వేషన్లు, రాజ్యాంగం అనే రెండు ప్రధాన అంశాలు కేంద్రంగా ఎన్నికలు జరుగుతున్నాయి.

రాజ్యాంగాన్ని బిజెపి మార్చాలనుకుంటుంది, ప్రజాస్వామ్యాన్ని అణిచివేయా లని చూస్తోంది అందుకే ఈ ఎన్నికలు దేశానికి చాలా ముఖ్యమైన అని వివరించారు.



## డీజీపీకి టీడీపీ నేతల వినతిపత్రం

అమరావతి, మహానాడు: పోలీసుల సమస్యల పరిష్కారించాలని టీడీపీ నాయకులు మహ్మద్ ఇక్బాల్, ఎం.ఎస్.బేగ్ శుక్రవారం డీజీపీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న తరుణంలో పోలీసులకు తగిన బాధ్యతలు అప్పగించాలని, ఎలక్షన్ డ్యూటీలో ఉన్న పోలీసులకు అలవెన్స్ లు సకాలంలో అందించాలని విజ్ఞప్తి చేశారు. బందోబస్తులో పాల్గొంటున్న పోలీసు లు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వాటిపై దృష్టిపెట్టాలని కోరారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది

- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి
- కూరగాయల వ్యాపారులతో మాటామంతీ
- సమస్యల పరిష్కారానికి భరోసా

దర్శి, మహానాడు: రాష్ట్రంలో జూన్ 4 తర్వాత కూటమి ప్రభుత్వం రాబోతుందని, చిరు వ్యాపారుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి హామీ ఇచ్చారు. శుక్రవారం ఆమె ఒక సాధారణ మహిళగా కూరగాయల షాపునకు వెళ్లి కూరగాయలు కొంటూ



వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగునీరు సక్రమంగా అందుతుందా, పెరిగిన విద్యుత్ చార్జీలతో వ్యాపారాలు ఎలా ఉన్నాయి అని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వమేనని, సమస్యలు తీరుస్తానని భరోసా ఇచ్చారు. దర్శి పట్టణంలో ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మౌలిక సదుపాయాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. ఎన్నికలు ముగిసినా కౌంటింగ్ టెన్షన్ లేకుండా ప్రజలతో మమేకం అవుతూ దర్శి సమస్యల పరిష్కారానికి ఆమె పడుతున్న తాపత్రయాన్ని స్థానికు లు అభినందిస్తున్నారు.

## ఏపీలో రికార్డు స్థాయిలో పోస్టల్ బ్యాలెట్లు

- జిల్లాల నుంచి తాజా లెక్కలతో సమాచారం
- మొత్తం 5,39,189 ఓట్లు పోల్కైనట్లు వెల్లడి
- ఆయా జిల్లాల్లో కౌంటింగ్ టేబుళ్లపైనా నిర్ణయం
- అత్యధికంగా శ్రీకాకుళంలో 38,865 ఓట్లు
- అత్యల్పంగా నరసాపురంలో 15,320 ఓట్లు
- ఆర్వో సీల్ లేని వాటిని లెక్కించాలని టీడీపీ వినతి

అమరావతి, మహానాడు: రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోద య్యాయి. ఆయా జిల్లాల నుంచి వచ్చిన లెక్కలతో ఈసీ నుంచి తాజాగా సమాచారం అందింది. మొత్తం 5,39,189 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా మొదటి స్థానంలో





శ్రీకాకుళం జిల్లాలో 38,865, రెండో స్థానంలో నంద్యాల జిల్లాలో 25,283, మూడో స్థానంలో కడప జిల్లాలో 24,918 పోస్టల్ బ్యాలెట్లు నమోద య్యాయి. అత్యల్పంగా నరసాపురంలో 15,320 పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ల వివరాలు రావడంతో ఆయా జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేయాలన్న అంశంపై రిటర్నింగ్ అధికారులకు కేంద్ర ఎన్నికల కమిషన్ సమా చారం పంపింది.

### ఆర్వో సీల్ లేని వాటిని పరిగణలోకి తీసుకోవాలి

అయితే పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సీల్, సంతకం లేని వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని టీడీపీ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానా ధికారి ముకేష్ కుమార్ మీనా మౌఖికంగా అంగీకరించారు. అయితే లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరు తోంది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన సీల్ లేకపోయినా పరిగణలోకి తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేస్తోంది. రిటర్నింగ్ అధికారి ఫాసిమెయిల్, గెజిటెడ్ ఆఫీసర్ సంతకం బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని చెబుతోంది. పోస్టల్ బ్యాలెట్లు భారీగా నమోదవడంతో అధికార పార్టీలో కలవరం మొదల్కైంది. గతంలో కంటే ఎక్కువగా పోస్టల్ బ్యాలెట్లు నమోదు అయ్యాయని, ఇది దేశంలో రికార్డు అని చెబుతున్నారు.


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ శనివారం 25, మే 2024

## రాజస్థాన్‌లో ‘టైసన్ నాయుడు’ కీలక షెడ్యూల్



ప్రామెసింగ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా సాగర్ కె చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా రివిల్ చేసిన ఈ సినిమా టైటిల్ ‘టైసన్ నాయుడు’ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ రాజస్థాన్‌లో సినిమాకు కీలకమైన 2 వారాల షెడ్యూల్‌ను ప్రారంభించారు. స్టన్ శివ పర్యవేక్షణలో రాజస్థాన్ కోటలలో పది రాత్రులు సినిమాకు సంబంధించిన బ్రెత్ టేకింగ్ యాక్షన్ బ్లాక్‌ను టీమ్ షూట్ చేస్తోంది. ఇది సినిమాలో మెయిన్ హైలైట్‌లలో ఒకటి. ఈ 2 వారాల లెన్తీ షెడ్యూల్‌లో మేకర్స్ కొంత టాకీ పార్ట్ కూడా షూట్ చేయనున్నారు. ఈ సబ్జెక్ట్‌పై టీమ్ సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉండటంతో రాజీపడకుండా సినిమాను రూపొందిస్తున్నారు. గ్లింప్స్‌లో చూపిన విధంగా, బెల్లంకొండ సినిమాలో మాస్ లుక్‌లో ఉన్నారు.

పోలీస్ గా మునుపెన్నడూ చూడని యాక్షన్ ప్యాక్ క్యారెక్టర్ లో ప్రెజెంట్ చేస్తున్నారు సాగర్ కె చంద్ర. టాప్ టెక్నీషియన్లు ఈ సినిమాకు పని చేస్తున్నారు. ముఖేష్ జ్ఞానేష్/అనిత్ డీవోపీ వ్యవహరిస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రానికి కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్‌లుగా వ్యవహరిస్తున్నారు. స్టన్ శివ, విజయ్, వెంకట్, రియల్ సతీష్ సినిమా యాక్షన్ పార్ట్‌ను పర్యవేక్షిస్తున్నారు.



## ఆషికా రంగనాథ్‌ను స్వాగతించిన ‘విశ్వంభర’ టీం

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ ‘విశ్వం భర’. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మెగా అభిమానులకు, సినీ అభిమానులకు చిరస్మరణీయమైన చిత్రాన్ని నిర్మించే అవకాశాన్ని వశిష్ట అద్భుతంగా వినియోగించుకుంటుండగా, యువి క్రియేషన్స్ రాజీపడకుండా భారీ కాన్వాస్‌పై సినిమాను నిర్మిస్తోంది. తాజాగా మైటీ ‘విశ్వంభర’ టీం, ఛార్మింగ్ ఆషికా రంగనాథ్‌ను విశ్వంభర ఎపిక్ సినిమాటిక్ జర్నీకి స్వాగతించింది. నా సామి రంగాలో తన అద్భుతమైన లుక్స్, నటనతో అందరినీ ఆకట్టుకున్న ఆషికాఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించనున్నారు.

మరికొందరు ప్రముఖ నటీనటులు ప్రముఖ పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన ఏజ్ లెస్ దివా త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. విశ్వంభర 2025 సంక్రాంతికి జనవరి 10న విడుదల కానుంది.



## ప్రపంచవ్యాప్తంగా జూన్ 7న ‘మనమే’

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ చిత్రం ‘మనమే’తో హెూల్సమ్ ఎంటర్ టైన్మెంట్‌ని అందించడానికి సిద్ధంగా వున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ లావిష్ గా నిర్మించిన ఈ చిత్రం సమ్మర్ రేసులో చేరింది. సమ్మర్‌ని ముగించడానికి మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసినట్లుగా జూన్ 7న ‘మనమే’ విడుదల కానుంది. సినిమాలకు సమ్మర్ బిగ్గెస్ట్ సీజన్లలో ఒకటి. అయితే, ఈ ఏడాది సమ్మర్‌లో టాలీవుడ్‌లో డీసెంట్ రిలీజులు జరగలేదు. ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 7న మనమే సినిమా థియేటర్లలోకి రావడంతో వారి నిరీక్షణ మరో రెండు వారాల్లో ఫలిస్తుంది. విడుదల తేదీ పోస్టర్ చేతిలో ల్యాప్‌టాప్ బ్యాగ్‌తో సూట్‌లో స్మార్ట్ అండ్ మోడరన్ అవతార్‌లో శర్వానంద్‌ని ప్రజెంట్ చేస్తోంది. తన ముఖం మీద ఆకర్షణీయమైన చిరునవ్వుతో చాలా ఆనందంగా కనిపించారు. టీజర్‌లో చూపించినట్లుగా, ఈ చిత్రంలో శర్వానంద్, కృతి శెట్టి విభిన్న పాత్రలలో అలరించనున్నారు.

ఇందులో విక్రమ్ ఆదిత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్‌లో శ్రీరామ్ ఆదిత్య మార్క్ ఎంటర్ టైన్మెంట్ అద్భుతంగా వుంటుంది. ఈ చిత్రానికి విష్ణు శర్మ, జ్ఞాన శేఖర్ వీఎస్ సినిమాటోగ్రాఫర్‌లు కాగా, హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.




## “యక్షిణి” ట్రైలర్ లాంఛ్, జూన్ 14 నుంచి స్ట్రీమింగ్

ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కాంబినేషన్ లో వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ “యక్షిణి”. ఈ వెబ్ సిరీస్ ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు తేజ మార్ని “యక్షిణి” సిరీస్ ను రూపొందిస్తున్నారు. జూన్ 14న తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో “యక్షిణి” వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు “యక్షిణి” వెబ్ సిరీస్ ట్రైలర్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత ప్రసాద్ దేవినేని మాట్లాడుతూ – పరంపర తర్వాత డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తో కలిసి మేము చేస్తున్న రెండో సిరీస్ ఇది. రొమాన్స్, కామెడీ, డ్రామా వంటి అంశాలతో యక్షిణి ఆకట్టుకుంటుంది. డిస్నీ మాకు ఎంత ఫ్రీడమ్ ఇచ్చిందో మేము బడ్జెట్ విషయంలో యక్షిణి టీమ్ కు అంత ఫ్రీడమ్ ఇచ్చాం. ఈ సిరీస్ పూర్తిగా దర్శకుడు తేజ మార్ని విజన్ అని చెప్పాలి. మా ఆర్కా టీమ్‌కు, డిస్నీ టీమ్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. మంచు లక్ష్మి మాట్లాడుతూ – యక్షిణి వెబ్ సిరీస్ లో జ్వాల క్యారెక్టర్ లో కనిపిస్తాను. ఈ స్క్రిప్ట్ చదివినప్పుడు ఈ క్యారెక్టర్ నేను తప్ప మరెవరు చేస్తారు అనిపించింది. షూటింగ్ లో ప్రతి రోజూ కొత్తగా అనిపించేది. నేను ఈ సిరీస్ చేయాలని రాసిపెట్టి ఉందని భావిస్తాను. ఆర్కా మీడియా, డిస్నీతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. వేదిక రోజూ ఏం తింటుందో గమనించేదాన్ని. అజయ్ అలా నిల్చుని ఉంటే చాలు పర్ ఫార్మ్ చేసినట్లే. తోటి ఆర్టిస్టులంతా అతనితో పోటీ పడాల్సిఉంటుంది. రాహుల్ విజయ్ ఫాదర్ , మా నాన్న కలిసి సినిమాలు చేశారు. ఇప్పుడు మేము కలిసి సిరీస్ చేయడం సంతోషంగా ఉంది. నేను ఎవరో అవకాశాలు ఇస్తారని వేచి చూడను. అవకాశాలు క్రియేట్ చేసుకుంటా. అందుకే సిరీస్ లు, షోస్ అంటూ ఏదో ఒక వర్క్‌లో బిజీగా ఉంటాను. యక్షిణి మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. తప్పకుండా చూడండి. అన్నారు.



## జూన్ 7న ‘ఆహా’లో ఇండియన్ ఐడల్ సీజన్ 3

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు, ప్రేమికుల నుంచి ప్రశంసలు పొందిన సింగింగ్ రియాలిటీ షో ‘ఆహా తెలుగు ఇండియన్ ఐడల్’. ఇప్పటికే రెండు సీజన్స్‌తో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన ఈ రియాలిటీ షో మూడో సీజన్‌తో మన ముందుకు రానుంది. జూన్ 7 నుంచి ఇండియన్ ఐడల్ సీజన్ 3 ఆహాలో ప్రేక్షకులను అలరించనుంది. ఇండియన్ ఐడల్ సీజన్ 3 గ్రాండ్ లాంచ్ ఈవెంట్ బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో... హెూస్ట్ శ్రీరామ్ చంద్ర మాట్లాడుతూ “ఇండియన్ ఐడల్ 3 సీజన్‌లో మళ్లీ రావటం చాలా చాలా సంతోషంగా ఉంది. 2010 నుంచి ఇప్పటి దాకా ఈ ప్రోగ్రామ్‌తో చాలా ఎమోషన్స్ ఎటాచ్ అయ్యాన్నాయి. ఈ సీజన్‌కు సంబంధించిన ఆడిషన్స్ జరిగినప్పుడు చాలా మంది కేవలం సింగర్స్ మాత్రమే కాదు.. చాలా మంది సంగీత కళకారులు ఇందులో పార్టిసిపేట్ చేశారు. ఇండియన్ ఐడల్ సీజన్ 3 గొప్ప టాలెంట్‌ను తీసుకురాబోతున్నారు. తొలి రెండు సీజన్స్‌ను మించిన టాలెంటెడ్ పర్సన్స్ వచ్చారు. మూడు నాలుగు నెలల పాటు ఈ మ్యూజికల్ జర్నీ కొనసాగనుంది. ఆహా నాకు కుటుంబం లాంటిది. మంచి అనుబంధం ఉంది. ఇండియన్ ఐడల్ జర్నీతో పాటు నటుడిగానూ ఆహాలో ప్రేక్షకులను పలకరించాను. ఇలాంటి గొప్ప మాధ్యమంలో ఇంకా కొత్త టాలెంట్ పరిచయం అవుతుంది. అందరికీ ఆల్ ది బెస్ట్” అన్నారు. సింగర్ గీతా మాధురి మాట్లాడుతూ “ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 2 చేసిన తర్వాత సీజన్ 3కి కాల్ వస్తుందని నేను అనుకోలేదు. అయితే నాకు ఆహా నుంచి కాల్ వచ్చింది. సీజన్ 3కి చక్కగా ఆడిషన్స్ ముగిశాయి. మంచి కంటెస్టెంట్స్ వచ్చారు. గత సీజన్స్‌లాగా ఈ సీజన్‌లోనూ చాలా మంచి ఆణి ముత్యాలు దొరికారు. వాళ్లు ఈ వేదిక ఎలా ఉపయోగించుకుని ప్రతిభను చాటుకుంటారో చూడాలి. ఇండియన్ ఐడల్ సీజన్ 3 చాలా చాలా బావుంటుంది” అన్నారు.

## “కన్యాకుమారి”లో తిరుపతి క్యారెక్టర్ పరిచయం చేస్తూ టీజర్

గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా “కన్యాకుమారి”. ఈ చిత్రాన్ని రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శక నిర్మాతగా సృజన్ రూపొందిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు “కన్యాకుమారి” సినిమా నుంచి తిరుపతి క్యారెక్టర్ ను పరిచయం చేస్తూ రైతు టీజర్ రిలీజ్ చేశారు. రైతు టీజర్ ఎలా ఉందో చూస్తే – శ్రీకాకుళం జిల్లాలోని పెంటపాడులో ఐదు ఎకరాల రైతు తిరుపతి. ఏడో తరగతి చదువుకున్న తిరుపతి వ్యవసాయం చేస్తుంటాడు. ఈ వృత్తే అతని పెళ్లికి అడ్డుగా మారుతుంటుంది. సంబంధాల కోసం వెళ్లిన చోటల్లా ఉద్యోగస్తుడైన కుర్రాడికే మా అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేస్తాం అంటారు. తిరుపతి రైతు అనే చిన్నచూపు చూస్తుంటారు. బాగా చదువుకున్న అమ్మాయినే పెళ్లి చేసుకుంటానని తనను తక్కువ చేసి మాట్లాడిన వాళ్లతో ఛాలెంజ్ చేస్తాడు తిరుపతి. ఈ యువ రైతు చేసిన సవాలును నిలబెట్టుకున్నాడా లేదా అనేది సినిమాలో చూడాలి.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144